తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక : 315 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శనివారం ఫిబ్రవరి 22, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur






## పదేళ్లుగా పాలమూరు ప్రాజెక్టులను

# ఎందుకు పూర్తి చేయలేదు

- కెసిఆర్, మోడీ, నా పాలనపై చర్చచేద్దాం
- కెసిఆర్, కిషన్ రెడ్డిలకు సిఎం రేవంత్ బహిరంగ సవాల్
- పాలమూరు ప్రాజెక్టులను ఎండబెట్టిన ఘనత కెసిఆర్‌దే
- ఉమ్మడి జిల్లా అభివృద్ధి కోసం ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తా
- మెడికల్ కాలేజీకి చిట్టెం నర్సిరెడ్డి పేరు ఖరారు
- నారాయణపేట జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

**నారాయణపేట, 21(తెలుగు వెలుగు):** పదేళ్ల బీఆర్ఎస్ పాలన ..11 ఏళ్ల మోదీ పాలన.. ఏడాది కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సిఎం రేంవత్ అన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి చర్చకు రావాలని అన్నారు.చర్చలో తాను ఓడితే ముక్కు నేలకు రాస్తానని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలకు ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.ప్రజాపాలన బాగలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చాం. .21 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేశామని చెప్పారు. పరిశ్రమలు ,ప్రాజెక్టులు రాకుండా బీఆర్ఎస్,బీజేపీ అడ్డుకుంటుందని మండిపడ్డారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత మక్తల్, నారాయణపేట్ ,కొడంగల్ ప్రాజెక్టులను మొదలు పెట్టానన్నారు. కేసీఆర్ గట్టిగా కొడతానంటున్నావ్.. గట్టిగా కొట్టడానికి అది ఫుల్లా.. ఆఫా.. కొట్టాలనుకుంటే ముందుగా మీ బిడ్డను ,కొడుకును, అల్లుడిని కొట్టు..మమ్మల్ని కొడితే మా కార్యకర్తలు ఊరుకుంటారా? ఇచ్చిన హామీలను ఐదేళ్లలో పూర్తి చేసే బాధ్యత నాదే అని రేవంత్ అన్నారు. గత పాలకులు పాలమూరు జిల్లాను పట్టించుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం

వివరాలు 2లో



- పవార్‌కు చేయి అందించి.. మంచినీళ్లు ఇచ్చిన మోడీ

## మరాఠీ సాహిత్య సమ్మేళనంలో

# ఆసక్తికర ఘటన

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** దేశ రాజధాని దిల్లీలో జరుగుతున్న 98వ అఖిల భారత మరాఠీ సాహిత్య సమ్మేళనంలో ఆసక్తికర ఘటన జరిగింది. విజ్ఞాన్ భవన్ వేదికగా జరుగుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎన్సీపీ అధినేత శరద్ పవార్ నడుమ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. శరద్ పవార్ కుర్చీలో కూర్చోవడానికి మోదీ సాయం చేయడంతో పాటు, తన చేతితో స్వయంగా గ్లాసులో నీళ్లు నింపి పవార్‌కు అందించారు. దీంతో అక్కడున్న వారంతా చప్పట్లతో హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ పాల్గొన్నారు. మరాఠి భాషకు

వివరాలు 2లో

## కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన మాజీ ఎంఎల్ఎ కోనేరు కోనప్ప



## భూపాలపల్లి కోర్టు

# ఉత్తర్వులను కొట్టివేయాలి

- హైకోర్టును ఆశ్రయించిన కేసీఆర్, హరీశ్‌రావు

**హైదరాబాద్,ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** మేడిగడ్డ బ్యారేజీ కుంగిన వ్యవహారంలో భారాస అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. రాజలింగ మూర్తి ఫిర్యాదు మేరకు భూపాలపల్లి కోర్టు విచారణకు స్వీకరించి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. భూపాలపల్లి జిల్లా కోర్టు ఉత్తర్వులను కొట్టివే యాలని కోరుతూ కేసీఆర్, హరీశ్‌రావు హైకో ర్టును ఆశ్రయించారు. విచారణ సందర్భంగా కేసీ ఆర్, హరీశ్‌రావు తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ జిల్లా కోర్టుకు విచారణార్హత లేకున్నా



ఉత్తర్వులు జారీచేసినట్లు చెప్పారు. భూపాలపల్లి జిల్లా కోర్టులో ఫిర్యాదు చేసిన రాజలింగమూర్తి మృతి చెందినట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మీడియా ద్వారా తనకు ఈ విషయం తెలిసిందని న్యాయమూర్తి చెప్పారు.

వివరాలు 2లో




# కృష్ణా యాజమాన్య బోర్డు భేటీ వాయిదా

- ఎపి హాజరకాక పోవడంతో నిర్ణయం

**హైదరాబాద్,ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):**కృష్ణా నది యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం వాయిదా పడింది. సమావేశానికి తాము హాజరుకాలేమని, వాయిదా వేయాలని ఏపీ అధికారులు కోరారు. దీంతో సమావేశాన్ని సోమవారానికి బోర్డు వాయిదా వేసింది.

వివరాలు 2లో

## ఒక్కరోజు కూడా కాలేదు...

# అప్పుడే విమర్శలా..?

- మాజీ సిఎం అతిశీ వ్యాఖ్యలపై సిఎం రేఖాగుప్తా మండిపాటు






# చైనాలో కొవిడ్ మాదిరి కొత్త వైరస్ గుర్తింపు !

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):**చైనాలో కొవిడ్ మాదిరిగా ఉన్న కొత్త వైరస్‌ను పరిశోధకులు గుర్తించారు. జంతువుల నుంచి మానవులకు సంక్రమించే ముప్పు ఉన్నట్టు భావిస్తున్నారు. గబ్బిలాల్లో గుర్తించిన ఈ కొత్త వైరస్‌ను హెచ్‌కేయూకోవ్ 2 గా పేర్కొన్నారు. ఇది కొవిడ్ 19 కి కారణమైన సార్స్ కొవి2 ను పోలి ఉన్నట్టు పరిశోధనల్లో గుర్తించినట్టు హాంకాంగ్‌కు చెందిన సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ పత్రిక తన కథనంలో పేర్కొంది.

వివరాలు 2లో

# జర్నలిస్టులకి ఆరోగ్య జీవిత బీమా: భట్టి విక్రమార్క

**హైదరాబాద్,ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):**జర్నలిస్టులకి హెల్త్ ఇన్సూరెన్సు కల్పించడంతో పాటు జీవిత బీమా కల్పించేదానిపై ప్రభుత్వంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం బడ్జెట్ లో తగిన నిధులు కేటాయిస్తామన్నారు. ఇళ్ల స్థలాల సమస్యను ఏం చేయాలనే దానిపై ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో హైదరాబాద్ యూనియన్ అఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ యూజే- టీడబ్ల్యూజేఎఫ్ ) 2025 డైరీని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్ యూజే అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, జగదీష్ జర్నలిస్టుల సమస్యలను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా జర్నలిస్టుల హెల్త్ కార్డులు పనిచేయడం లేదని చెప్పారు. జర్నలిస్టుల కుటుంబాలకి ప్రతి ఏడాది రూ.10 లక్షల వరకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని



కోరారు.ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ స్కీం లో జర్నలిస్టుల హెల్త్ స్కీం కలిపి అన్ని ప్రైవేటు , కార్పొరేట్ ఆసుపత్రుల్లో జర్నలిస్టులకు ఉచిత వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుల కోసం రైతు బీమా అమలు చేస్తున్నారని,

వివరాలు 2లో



# ఎల్ఆర్ఎస్ పేరుతో రూ.50 వేల కోట్ల దోపిడీ: బండి సంజయ్

**హైదరాబాద్,ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):**తెలంగాణ జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు బిజెపి వైపే ఉన్నారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. మొదటి ప్రాధాన్యతా ఓటుతోనే మూడు ఎంఎల్ సి సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేసిందని దుయ్యబట్టారు. పెద్దపల్లిలో బండి

వివరాలు 2లో

## మరాఠీ సాహిత్య సమ్మేళనంలో ఆసక్తికర ఘటన

(మొదటి పేజీ తరువాయి)

కొన్ని నెలల క్రితం కేంద్రం శాస్త్రీయ భాష హోదా కల్పించింది. ఈ నేపథ్యంలో దాదాపు 71 ఏళ్ల తర్వాత దిల్లీ వేదికగా రెండోసారి ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. తొలిసారి జవహర్‌లాల్ నెహ్రూ దిల్లీలో మరాఠా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా శరద్ పవార్.. మోదీని ప్రశంసించారు. కార్యక్రమానికి ఆహ్వానించినప్పుడు వెంటనే కాదనకుండా అంగీకరించారని తెలిపారు. మరాఠీకి ఉన్నత భాష హోదా ఇవ్వడంలో ప్రధాని మోదీ పాత్ర కీలకం అంటూ కొనియాడారు. తన ప్రసంగం ముగించుకుని వచ్చి కుర్చీలో కూర్చొనే క్రమంలో ఈ అరుదైన సన్నివేశం చోటుచేసుకుంది.

## భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఫిర్యాదు చేసిన వ్యక్తి మృతిచెందితే ఈ పిటిషన్‌పై ఎలా విచారణ చేపడతామని ప్రశ్నించారు. ఫిర్యాదుదారు మృతి చెందినా విచారణ కొనసాగించాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోరారు. ఈ మేరకు సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులు ఉన్నాయన్నారు. వాదనలు వినిపించేందుకు గడువు ఇవ్వాలని కోరారు. తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేశారు.


## కృష్ణా యాజమాన్య బోర్డు భేటీ వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ మేరకు రెండు రాష్ట్రాలకు సమాచారం అందించామని అధికారులు వెల్లడించారు. కాగా, శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి కృష్ణా నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా తరలిస్తున్నదని, వెంటనే అడ్డుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేశారు. రెండు ప్రాజెక్టుల పరిధిలో 35 చోట్ల టెలిమెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో బోర్డు చైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన శుక్రవారం మధ్యాహ్నం సమావేశం ఏర్పాటు చేసింది. అయితే ఏపీ విజ్ఞప్తితో సమావేశం వాయిదాపడింది. అయితే కృష్ణా, గోదావరి జలాలను ఏపీ తరలించుకుపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించిన విషయం తెలిసిందే. 666 టీఎంసీలకు గాను ఏపీ ఇప్పటికే 657 టీఎంసీలను వినియోగించుకున్నదని, తెలంగాణకు 343 టీఎంసీలకు గాను 220 టీఎంసీలు మాత్రమే వినియోగించుకోవడం ప్రభుత్వ అసమర్థతేనని మండిపడ్డారు. ఇప్పటికైనా సర్కారు కండ్లు తెరిచి రైతుల పంటలు కాపాడలంటే తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు నీటి విడుదలను వెంటనే బంద్ చేయించాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన మాజీ ఎంఎల్ఏ కోనేరు కోనప్ప

**హైదరాబాద్,ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):**సిర్పూర్ కాగజ్‌నగర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఇకపై ఏ పార్టీలో చేరకుండా స్వతంత్రంగా ఉంటానని ఆయన తెలిపారు. గతంలో బిఆర్ఎస్ నేత అర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన వ్యాఖ్యల వల్లే తాను బిఆర్ఎస్ పార్టీని వీడినట్లు ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీని, కెసిఆర్‌ను తాను ఎప్పుడూ విమర్శించలేదని ఆయన స్పష్టం చేశారు. తాజాగా జరుగుతున్న గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బిఎస్పీ అభ్యర్థికి మద్దతు ప్రకటిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. గతేడాది మార్చి 6వ తేదీన కోనేరు కోనప్ప సిఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అంతకుముందు కోనప్ప 2014 ఎన్నికల్లో బిఎస్పీనుంచి పోటీ చేసి నాటి బిఆర్ఎస్ అభ్యర్థి కావేటి సమ్మయ్యపై విజయం సాధించారు. ఎన్నికల తర్వాత అధికార బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం 2018లో బిఆర్ఎస్ నుంచి పోటీ చేసి మరోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. 2023లో జరిగిన ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి పాల్వాయి హరీశ్ చేతిలో ఓటమిపాలయ్యారు. ఆ ఎన్నికల్లో తనపై బిఎస్పీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను బిఆర్ఎస్‌లో చేర్చుకోవడంతో అసంతృప్తికి గురైన కోనప్ప సిఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఏడాది గడవకుండానే కోనప్ప కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఇటీవల సిర్పూర్ కాగజ్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్‌లో నెలకొన్న విభేదాలు రచ్చకెక్కాయి.



## పదేళ్లుగా పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. నారాయణపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 'పదేళ్ల పాటు ఏగ్రామంలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించింది. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు. అంతకు ముందు ఎంపీగా గెలిపిస్తే.. ఏ నాడూ పాలమూరు గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించలేదు. తెలంగాణ సాధించుకున్న తర్వాత కూడా ఈ జిల్లాకు న్యాయం జరగలేదు. గతంలో కొందరు సీఎంలు పాలమూరు పేరు చెప్పి రాజకీయం చేశారు కానీ, జిల్లాకు చేసిందేమీ లేదు. భీమ, నె÷-టటెంపాడు, కోయిల్‌సాగర్, సంగంబండం, కల్వకుర్తి ప్రాజెక్టుల పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదు. పదేళ్లలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఇవాళ చంద్రబాబుతో పంచాయితీ ఉండేది కాదు. వైఎస్ఆర్, జగన్ పోతిరెడ్డిపాడు ద్వారా కృష్ణా నీళ్లు రాయలసీమకు తరలించుకుపోతుంటే కేసీఆర్ నోరెత్తలేదు. నా మీద పగతో మక్తల్-నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టును పక్కన పడేశారు.ప్రజా పాలన సరిగా లేదని విమర్శలు చేస్తున్నారు. పదేళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు, 12 ఏళ్ల నుంచి మోదీ ప్రధానిగా ఉన్నారు, 12 నెలలుగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలో ఉంది. ప్రతిపక్ష నేతగా కేసీఆర్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు వస్తే ముఖ్యమంత్రిగా నేను సిద్ధం. గత పదేళ్ల పాలనపై చర్చిద్దాం.. చర్చలో ఓడితే ముక్కు నేలకు రాస్తా. పదేళ్లలో ఏమీ చేయని వాళు ఏడాదిలోనే కాంగ్రెస్ ఏమీ చేయలేదని అంటున్నారు. పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు, పరిశ్రమలను అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నారు. మోసగాళ్ల మాటలు విని భూసేకరణను అడ్డుకోవద్దు. భూమి కోల్పోయిన వారికి మంచి పరిహారం ఇచ్చి న్యాయం చేసే బాధ్యత నాదని సీఎం అన్నారు. ఇకపోతే ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధి కోసం ఎన్ని వేల కోట్లయినా ఖర్చుచేస్తానన్నారు. నారాయణపేట జిల్లా అప్పకపల్లిలో మెడికల్ కాలేజీ,హాస్టల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్..70 ఏండ్ల తర్వాత మహబూబ్ నగర్ జిల్లా వ్యక్తికి సీఎం అయ్యే అవకాశం వచ్చింది. జిల్లా అభివృద్ధి కోసం చేయాల్సినవన్నీ చేస్తా. నా జిల్లా అభివృద్ధి కోసం ఎన్నివేల కోట్ల రూపాయలైనా రాష్ట్ర బడ్జెట్లో కేటాయిస్తా. జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటా. ఇక్కడి మెడికల్ కాలేజీకి చిట్టెం నర్సిరెడ్డి పేరు పెట్టాలని అదేశిస్తున్నా అని రేవంత్ అన్నారు. ఇక్కడి ఎమ్మెల్యే పర్ణికా ఓ డాక్టర్ కావడం ఇక్కడి మెడికోల అదృష్టమన్నారు. మీ అవసరాలు ఎంఎల్‌ఏ కు చెప్పాల్సిన పనిలేదు. ఈ వృత్తి ఓ మానవీయ దృక్పథంతో చేయాల్సిన పని. ఇక్కడి పారా మెడికల్ సిబ్బందికి మిడిల్ ఈస్ట్ లో చాలా డిమాండ్ ఉంది.. ఆ కోవలో కూడా మీ ఉపాధి కోసం ప్రభుత్వం ఆలోచి స్తుంది. జీవితంలో ఇది చాలా కీలక సమయం.. మీరు వినియో గించుకుని చదువులో రాణించాలి. పేదలకు నాణ్యమైన వైద్యం అందాలి. మారుమూల గ్రామాల పేదలకు వైద్య సేవలందిస్తాం. టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ లేకుండా గొప్ప డాక్టర్లు కాలేరు. అద్దాల మేడలు అభివృద్ధి కాదని అంబేద్కర్ చెప్పారు. మెడికల్ కాలేజీలకు నిధుల లోటు రానివ్వం అని రేవంత్ అన్నారు.

## ఒక్కరోజు కూడా కాలేదు...అప్పుడే విమర్శలా..?

**● మాజీ సిఎం అతిశీ వ్యాఖ్యలపై సిఎం రేఖాగుప్తా మండిపాటు**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** భాజపా ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చలేదంటూ దిల్లీ మాజీ సీఎం ఆతిశీ చేసిన విమర్శలను కొత్త సీఎం రేఖా గుప్తా తిప్పికొట్టారు. ఒక్కరోజుకే విమర్శలు చేయడం దారుణమని అన్నారు. కాంగ్రెస్ 15 ఏళ్లు, ఆప్ 13 ఏళ్లు దిల్లీని పాలించాయి. ఇన్నేళ్లపాటు మీరేం చేశారో చూసుకోకుండా.. అధికారంలోకి వచ్చి ఒక్కరోజు కూడా కానీ మాపై విమర్శలు చేస్తారా.. మొదటిరోజే మేం క్యాబినెట్ సమావేశం జరిపాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయుష్మాన్ భారత్ యోజనను అందుబాటులోకి తీసుకువచ్చాం. దాంతో ప్రజలకు రూ.10లక్షల మేర వైద్యసహాయం అందనుంది.ఈ పథకాన్ని ఆప్ అమలు చేయలేదు. మమ్మల్ని ప్రశ్నించే హక్కు వారికి లేదు. ప్రధాని మోదీ నాయకత్వంలో దిల్లీ తన హక్కులన్నీ పొందుతుంది. ముందు మీరు మీ పార్టీ గురించి చూసుకోండి. ఎంతోమంది మీ పార్టీని వీడాలని చూస్తున్నారు. కాగ్ రిపోర్ట్‌ను అసెంబ్లీలో పెడితే అందరి జాతకాలు బయటపడతాయని ఆందోళన చెందుతున్నారని రేఖ దుయ్యబట్టారు. దిల్లీలో మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థికసాయం అందించే పథకాన్ని మొదటి క్యాబినెట్ సమావేశంలో ఆమోదిస్తామని భాజపా హామీ ఇచ్చిందని, కానీ మొదటిరోజే దానిని ఉల్లంఘించిందని ఆతిశీ విమర్శించారు. దీనిపైనే సీఎం స్పందన వచ్చింది. నిన్న రామ్‌లీలా మైదానంలో భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో దిల్లీ 9వ ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణం చేసిన సంగతి తెలిసిందే. ప్రమాణ కార్యక్రమం ముగిసిన వెంటనే ఆమె సచివాలయానికి వెళ్లి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 నాటికి అర్హులైన మహిళల బ్యాంకు ఖాతాల్లో నెలవారీ ఆర్థిక సహాయం రూ.2,500 జమ చేస్తామని తెలిపారు. దిల్లీ అభివృద్ధి కోసం ఒక్కరోజు కూడా వృథా చేయకుండా శ్రమిస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న 14 కాగ్ రిపోర్టులను అసెంబ్లీ తొలి సమావేశాల్లోనే సభలో ప్రవేశపెడతామని చెప్పారు. ఆమె అధ్యక్షతన దిల్లీ సచివాలయంలో గురువారం రాత్రి 7 గంటల సమయంలో తొలి మంత్రివర్గ భేటీ జరిగింది. అనంతరం మంత్రులందరితో కలిసి యమునా ఘాట్ వద్దకు వెళ్లి హారతి నిర్వహించారు.ద

## చైనాలో కొవిడ్ మాదిరి కొత్త వైరస్ గుర్తింపు !

(మొదటి పేజీ తరువాయి)

గబ్బిలాల్లో కరోనా వైరస్‌లపై విస్తృత పరిశోధనలు చేసి 'బ్యాట్ ఉమెన్ 'గా పేరొందిన ప్రఖ్యాత వైరాలజిస్టు షీ ఝెంగ్‌లీ ఈ పరిశోధన బృందానికి సారథ్యం వహించారు. ఇందులో గాంఘ్జౌ లేబొరేటరీ , గాంఘ్జౌ అకాడమీ అఫ్ సైన్సెస్, వుహాన్ విశ్వవిద్యాలయంతోపాటువుహాన్ ఇనిస్టిట్యూట్ అఫ్ వైరాలజీకి చెందిన శాస్త్రవేత్తలు భాగస్వాములుగా ఉన్నారు. ఈ పరిశోధనకు సంబంధించిన పరిశోధన పత్రం సెల్ జర్నల్‌లో సమీక్షకు ఉంచినట్లు కథనంలో పేర్కొన్నారు. ఈ వైరస్ మెర్బెకోవైరస్‌తోపాటు ప్రాణాంతక మెర్స్‌కోవ్ (మిడిల్ ఈస్ట్ రెస్పిరేటరీ సింద్రోమ్) ఉప రకానికి చెందినదిగా గుర్తించారు. ఇది హెచ్‌కేయూ5 కరోనా వైరస్ సంతతికి చెందినదిగా పేర్కొన్నారు. ఈ వైరస్‌ను తొలుత హాంకాంగ్ లోని జపనీస్ పిపిస్ట్రెల్ రకం గబ్బిలాల్లో గుర్తించారు. తాజా పరిశోధన ప్రకారం హెచ్‌కెయు 5 కొవి2 నేరుగా లేదా మాధ్యమ జీవుల ద్వారా మనుషులకు వ్యాపించే అవకాశం ఎక్కువగా ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ వైరస్ సామర్థం కొవిడ్ 19తో పోలిస్తే తక్కువేనని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

## రుణమాఫీపై అందమైన కట్టుకథలు

**● గాంధీభవన్ దాకా వచ్చిన వారు మీ ఇంటికీ వస్తారు**

**● ఆరు గ్యారెంటీలపై ఇంకా నిలదీస్తారు**

**● మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**



**హైదరాబాద్, 21(తెలుగు వెలుగు):** అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజలు నిలదీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇప్పటికీ చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదని, రైతుల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయని హరీశ్‌రావు తెలిపారు. గాంధీ భవన్ వద్ద ధర్నాకు దిగిన రైతు విషయంలో హరీశ్‌రావు స్పందించారు. అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ.. మిమ్మల్ని నిలదీసేందుకు తుంగతుర్తి నుంచి గాంధీ భవన్ దాకా వచ్చిన రైతు తోట యాదగిరి గారికి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. మీరిచ్చిన ఆరు గ్యారెంటీలు ఎన్నికల గారడీనేనని, 420 హామీల అమలు వట్టి బూటకమేనని తెలంగాణ ప్రజలు తక్కువ సమయంలోనే తెలుసుకున్నరు. మిమ్మల్ని నిలదీసేందుకు ఒక్కొక్కరిగా గాంధీ భవన్‌కు చేరకముందే పాపపరిహారం చేసుకోండి. రైతులు, మహిళలకు, విద్యార్థులకు, వృద్ధులకు, ఉద్యోగులకు.. అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోండి అని రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సూచించారు. ఈరోజు గాంధీ భవన్ దాకా వచ్చిన వారు, రేపో మాపో మీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ దాక వస్తరు. ప్యాలెస్ పాలన వదిలి ప్రజా పాలన కొనసాగించు. ఏడు పదుల వయస్సులో రుణమాఫీ కోసం బ్యాంకుల చుట్టూ తిరిగిండు, అధికారులను వేడుకున్నడు. అయినా వెనకడుగు వేయకుండా గాంధీ భవన్ దాకా వచ్చి పోరాటం చేస్తున్న రైతు యాదగిరి పట్టుదలకు అభినందనలు. ఇదే స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలు మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయాలని, హామీలు అమలు చేసే దాకా కొట్లాడాలని బీఆర్ఎస్ పక్షాన పిలుపునిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## జర్నలిస్టులకి ఆరోగ్య జీవిత బీమా: భట్టి విక్రమార్క

(మొదటి పేజీ తరువాయి)

అక్రిడేటెడ్ జర్నలిస్టులందరికీ జర్నలిస్టు బీమా కింద జీవిత బీమా అమలు చేయాలని కోరారు. ఏదేని కారణంతో జర్నలిస్టు చనిపోతే వారి కుటుంబాలకు పరిహారం కింద రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలు అందేలా ప్రభుత్వం జర్నలిస్టు బీమా పథకం తీసుకురావాలని కోరారు. సానుకూలంగా స్పదించిన డిప్యూటీ సీఎం జర్నలిస్టుల ఆరోగ్య బీమా, జీవిత బీమా, హెల్త్ కార్డులపై తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనారోగ్యంతో చికిత్స తీసుకుని ఇంటి దగ్గర రెండు మూడు నెలలు విశ్రాంతిలో ఉండే జర్నలిస్టులకూ కుటుంబ పోషణ కోసం ఆర్థిక సహకారం అందించే విషయమై పరిశీలన చేస్తామన్నారు.ఇళ్ల సమస్య కోర్టు పరిధిలో ఉన్నందున ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై ఆలోచన చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌యూజే వర్కింగ్ ప్రెసిడెంట్ గంద్ర నవీన్, ట్రెజరర్ బట్టిపాటి రాజశేఖర్, నాయకులు రామకృష్ణ, చిట్యాల మధుకర్, క్రాంతి, ప్రశాంత్ , కొడవటి నవీన్, సీనియర్ జర్నలిస్టులు యాదగిరి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఆర్ఎస్ పేరుతో రూ.50 వేల కోట్ల దోపిడీ: బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడారు. కులగణన విషయంలో కొరివితో కాంగ్రెస్ తలగోక్కుంటుందని ఎద్దేవా చేశారు. బిసిల్లో ముస్లింలను ఎందుకు కలిపారని బండి ప్రశ్నించారు. ముస్లింలను తీసి బిసిలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముస్లింలను తొలగిస్తేనే బిసి రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తుందని స్పష్టం చేశారు.ఎల్‌ఆర్ఎస్ పేరుతో ప్రభుత్వం కొత్త దుకాణం పెట్టిందని దుయ్యబట్టారు. ఎల్‌ఆర్ఎస్ పేరుతో రూ.50 వేల కోట్ల దోపిడీకి రేవంత్ ప్రభుత్వం ప్లాన్ చేసిందని ధ్వజమెత్తారు. టీచర్ల కోసం లాఠీ దెబ్బలు తగులుతున్నా తగ్గకుండా ఛాతీ ఎత్తి పోరాడామన్నారు. ఆంక్షలు, అడ్డంకులు సృష్టించినా అడుగేసి గురువుల కోసం గొంతెత్తామన్నారు. చావుకు ఎదురొడ్డి కొట్లాడి చదువులు చెప్పే ఉపాధ్యాయులకు అండగా నిలిచామని, అధికారం లేకుండానే టీచర్ల కోసం నిలబడ్డ తెగువ మాదని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ సారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు. శాసన మండలిలో బిజెపి అభ్యర్థులు మీ గొంతుకై నినదిస్తారని, మీ గోసలపై నిలదీస్తారని, సమస్యలని ప్రస్తావిస్తారని, పరిష్కార మార్గం పటిస్తారని అని అన్నారు.

## తాజ్ బంజారాకు జిహెచ్ఎంసి షాక్

**● పన్ను కట్టనందకు హోటల్ సీజ్**

**హైదరాబాద్,21(తెలుగు వెలుగు):** హైదరాబాద్ సిటీలో ఫేమస్ అయిన తాజ్ బంజారా హోటల్‌కు జీహెచ్ఎంసీ అధికారుల షాక్ ఇచ్చారు. హైదరాబాద్ బంజారాహిల్స్ తాజ్ బంజారా హోటల్‌ను జీహెచ్ఎంసీ అధికారులు సీజ్ చేశారు. గత రెండేళ్లుగా పన్ను చెల్లించకపోవడంతో ఈ మేరకు అధికారులు సీజ్ చేశారు. పన్ను చెల్లించాలని పలు మార్లు నోటీసులు ఇచ్చినా హోటల్ యాజమాన్యం స్పందించలేదు. దీంతో అధికారులు హోటల్‌ను సీజ్ చేశారు. మొత్తం రూ. కోటి 47 లక్షల టాక్స్ పెండింగ్ ఉందని, పన్ను చెల్లించాలని.. జీహెచ్ఎంసీ అధికారులు 5 సార్లు నోటీసులు ఇచ్చిన హోటల్ యాజమాన్యం స్పందించక పోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. గడిచిన రెండు సంవత్సరాలుగా హోటల్ నిర్వాహకులు జీహెచ్ఎంసీకి పన్ను బకాయలు చెల్లించలేదు. దీనిపై పలుమార్లు నోటీసులు ఇచ్చారు. అయినా హోటల్ నిర్వాహకుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. పరిస్థితి గమనించిన జీహెచ్ఎంసీ అధికారులు శుక్రవారం ఉదయం హోటల్‌ను సీజ్ చేశారు. హైదరాబాద్ సిటీలో ఫేమస్ అయిన.. నిత్యం బిజీగా ఉండే తాజ్ బంజారా హోటల్‌కు సెలబ్రెటీలు ఎక్కువగా వస్తుంటారు. క్రికెటర్లు ఎప్పుడు వచ్చినా ఈ హోటల్‌లో బస చేస్తుంటారు. అలాగే దేశంలోని కీలక రాజకీయనేతలు హైదరాబాద్ వచ్చినప్పుడు ఇక్కడే స్టే చేస్తారు. అనుకూలంగా ఉండడం తో ఎక్కువ మంది ఈ హోటల్ వైపు మొగ్గుచూపుతారు. అటాంటి హోటల్ సీజ్ కావడం గమనార్హం.

## పోటీ నుంచి తప్పకున్న బిఆర్ఎస్

**● జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఏకగ్రీవం**

**హైదరాబాద్,ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. బలం లేకపోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీలో 15 మంది సభ్యులకు గాను 17 నామినేషన్లు దాఖలయ్యాయి. ఎఐఎంఐ నుంచి 8 మంది, కాంగ్రెస్ నుంచి ఏడుగురు, బీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు తమ నామినేషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారు. దీంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. 15 మంది స్టాండింగ్ కమిటీలో ఎంఐఎం నుంచి 8, కాంగ్రెస్ నుంచి 7 సభ్యులు ఉండనున్నారు.గతంలో బీఆర్ఎస్ నుంచి ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్ వేయగా....అధిష్టానం ఆదేశంతో నామినేషన్లు విత్ డ్రా చేసుకున్నారు. గత పదేళ్లుగా స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అవుతూ వస్తున్నాయి. అలాగే గత పదేళ్లలో తొలిసారి కాంగ్రెస్ కార్పొరేటర్లు స్టాండింగ్ కమిటీలో చోటు దక్కించు కున్నారు. ÷ూగా.. జీహెచ్ఎంసీలో మొత్తం 150 మంది కార్పొరేటర్లు ఉంటే అందులో 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులను ప్రతీ ఏడాది ఎన్నుకోవడం జరుగుతుంది. జీహెచ్ఎంసీలో పాలనాపరంగా, కొత్త ప్రాజెక్ట్‌లకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోవాలని అనుకున్నా మేయర్, డిప్యూటీ మేయర్ అనంతరం ఈ 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎంతో కీలకం. గడిచిన పదేళ్ల వ్యవధిలో ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరగలేదు. ప్రతీసారి కూడా ఎన్నికలు ఏకగ్రీవంగా జరుగుతూనే ఉంది. ఈ సారి కూడా సంఖ్యాబలం లేకపోవడంతో బీఆర్ఎస్ కార్పొరేటర్లు తప్పుకోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం, 22 ఫిబ్రవరి 2025





## ఉత్సాహంగా స్వయం పరిపాలన దినోత్సవం

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ ఫిబ్రవరి 21:** పెద్ద శంకరంపేట్. మండల పరిధిలోని మల్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యాబోధనా చేశారు. కార్యక్రమంలో డీఈఓ గా ఆంజనేయులు. ఎంఈఓ గా శివకుమార్. ప్రధానోపాధ్యాయులుగా నరసింహ గౌడ్. ఉపాధ్యాయులుగా సుస్మిత వైష్ణవి .తుకారం పరశురాం. చిరంజీవి.మురళీకృష్ణ .రాజు లోకేష. వ్యవహరించారు. ఈ కార్య క్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుష్మ. ఉపాధ్యాయులు ఆనంద్. స్రవంతి. సచిన్ కుమార్ పర్యవేక్షించారు.

## చెత్తను వేరు చేసి సంపదకు చర్యలు



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి) :** పెదపూడి పంచాయతీ పరిధిలోని చెత్త నుండి సంపద కేంద్రం డివిజన్ పంచాయతీ అధికారిని అమ్మమణి సందర్శించారు. శుక్రవారం అక్కడ ఉన్న క్లాప్ మిత్రాలకు షెడ్డు నిర్వహణపై అనేక సూచనలు ఆమె చేశారు. ప్రతి ఇంటి నుండి తడి,పొడి చెత్త వేరువేరుగా సేకరించి సంపదకు కృషి చేయాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని అమ్మమణి సూచించారు. ఇవోఆర్డి ఎమ్ఎస్ఎన్ రెడ్డి, పంచాయతీ ఈవో ఉషారాణి,అనంతలక్ష్మి తదితరులు ఉన్నారు.

## 23న గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష: ప్రిన్సిపాల్ ఉషా కిరణ్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21 తెలుగు వెలుగు** :తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే 5వ తరగతి నుంచి 9వ తరగతి కి గల గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష ను సద్వినియోగం చేసుకోగలరని మోమిన్ పేట్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కలశాల ప్రిన్సిపాల్ ఉషా కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. 23న నిర్వహించే కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ సెంటర్ విషయంలో కాస్త ఇబ్బంది కలిగే అవకాశం ఉంది.ఎందుకంటే ఏ ప్రాంతానికి కేటాయించిన గురుకుల పాఠశాలలు ఆ ప్రాంతంలో లేవుకాబట్టి తల్లిదండ్రులు ముందుగానే గమనించి పరీక్ష సెంటర్ ని తెలుసుకోగలరని అన్నారు. విద్యార్థులు పరీక్షకు వచ్చేటప్పుడు హాల్ టికెట్,ఎగ్జామ్ ప్యాడ్, బ్లూ లేదా బ్లాక్ పెన్,ఆధార్ కార్డు తీసుకొని ఉదయం 9:00 గంటలకు ఎగ్జామ్ సెంటర్ కి చేరుకోగలరని అన్నారు. గమనిక: మోమిన్ పెట్ గురుకుల పాఠశాల వికారాబాద్ పరిధిలోని బూరుగుపల్లి నందు పాత కలెక్టరేట్ ఆఫీస్ లో ఉన్నది.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు 27న సెలవు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ఈనెల 27న జరగనున్న కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ గ్రాడ్యుయేట్స్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ఈ నెల 27న రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సెలవు ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సెలవు ప్రకటించింది అన్నారు. కావున ఉద్యోగులు 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు.

## అణగారి పోతున్న కలలకు ప్రాణం పోస్తున్న ఎన్కేపల్లి గ్రామస్తులు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట మండలం ఎక్కేపల్లి గ్రామం నందు గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ పోచమ్మ తల్లి జీవిత చరిత్ర భాగవతం కార్యక్రమానికి ప్రైవేట్ పాఠశాల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాలిపటేల్ ప్రభు పాల్గొని భాగవత కార్యక్రమాన్ని నేర్పిన పంతులైన బంటు నర్సింలు గారిని మరియు ఈ భాగవతంలో అభినయం చేస్తున్న కళాకారులను సహకరించిన భజన బృందాన్ని గ్రామస్తులను శాంతినికేతన్ విద్యాలయం తరఫున ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేయడం జరిగింది అణగారి పోతున్న పోతున్న ఆనాటి కళలను ఎక్కేపల్లి గ్రామస్థులు మరొక తరానికి ఆనాటి దేవతల జీవిత చరిత్రలను గుర్తు చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా ఈ యొక్క భాగవత కార్యక్రమం ఎన్కేపల్లి గ్రామంలో జరగడం చాలా సంతోషకరం . నేటి భాగవత కార్యక్రమంలో శాంతినికేతన్ విద్యాలయం విద్యార్థులు దొడ్ల సుశాంత్ దొడ్ల చరణ్ తేజ పాత్రల్లో నటించి ప్రాణం పోశారు వారి నటనకు గ్రామస్తులు ముగ్గులయ్యారు మా పాఠశాలకు గర్వకారణమని అన్నారు. ఈరోజు ముగింపు కార్యక్రమంలో నాకు ఈ అవకాశం ఇచ్చిన పంతులు గారికి నిర్వాహకులకు గ్రామస్థులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూన్న ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్లు రాములు గంగయ్య మరియు దొడ్ల వెంకటేశం సంగమేశ్వర్ అక్షయ్ కుమార్ లాలప్ప కుమార్ గ్రామ యువకులు పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## శివనామ స్మరణతో మానసిక ప్రశాంతత..

● శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి..





**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ ఫిబ్రవరి 21:** శివనామ స్మరణతో మానసిక ప్రశాంతత లభిస్తుందని రంగంపేట పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి అన్నారు.. పెద్ద శంకరపేట మండల పరిధిలోని గొట్టిముక్కుల గ్రామంలో ఆత్మలింగ శివాలయ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరై వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గోపూజ గణపతి పూజ స్వస్తి వాచనం ద్వారక పూజ అఖండ దీపారాధన మాతృక వాస్తు క్షేత్రపాలక నవగ్రహ సర్వతోభద్ర మండప పూజ అగ్ని ప్రతిష్టాపన ఆవాహిత స్థాపిత దేవత హవనం లాంటి కార్యక్రమాలు వేదమంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు.. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ 23వ తేదీ నాడు ఉదయం మూల నక్షత్ర యుక్త మేష లగ్న పుష్కరాంశమున ఆత్మ లింగ శివాలయంలో లింగ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరుగునని తెలిపారు.. ప్రాణ ప్రతిష్టలో సర్వేశ్వర అంబికా శివయోగి స్వామీజీ .. సోమయ్య అప్ప మహారాజ్.. గిరి మహారాజ్.. కిని మహారాజ్.. సంగ్రామ్ మహారాజ్.. పాల్గొనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాద స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా భక్తులకు ఆలయ కమిటీ పిలుపునిచ్చారు.

## స్వయం సహాయక సంఘాల మహిళలు ఇటుకల తయారీ, ఇండ్ల నిర్మాణం శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

● న్యాక్ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇండ్ల నిర్మాణం ఇటుకల తాయారు పై శిక్షణ ● శిక్షణకు జిల్లాలో 118 మంది మహిళల ఎంపిక ● మూడు విడతల్లో శిక్షణ

● ఒక్కో విడుత లో 35 మంది మహిళలకు ఆరు రోజుల శిక్షణ





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం కోసం స్వయం సహాయక సంఘాల మహిళలకు న్యాక్ (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్) ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. సంగారెడ్డి ప్రభుత్వ ఐటిఐ లోని న్యాక్ శిక్షణ కేంద్రం లో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇండ్ల నిర్మాణం, సిమెంట్ ఇటుకల తయారీ శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రారంభించారు. జిల్లాలోని అన్ని మండలాల నుండి మండలానికి ఐదు మంది చొప్పున ఆసక్తి అనుభవం ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇటుకల తయారీ , ఇండ్ల నిర్మాణం పై శిక్షణ కార్యక్రమాన్ని న్యాఖా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఒక్కో విడతలో 35 మందికి ఆరు రోజుల శిక్షణ ఇవ్వన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణ వల్ల గ్రామాలలో ఎక్కడికక్కడ ఇటుకలు తయారు చేసే యూనిట్లు నెలకొల్పడంతో పాటు మేస్త్రిలు అందుబాటులో ఉంటారన్నారు. దీంతో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థికంగా ప్రయోజనం కలగడంతో పాటు ఇందిరమ్మ ఇల్లా నిర్మాణం పనులు వేగంగా పూర్తయ్యే అవకాశం ఉంటుందన్నారు. గ్రామాలలో తక్కువ ధరకు నాణ్యమైన సిమెంట్ ఇటుకలు అందుబాటులో ఉంటాయన్నారు. మహిళలు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ మహిళలకు సూచించారు ఈ కార్యక్రమంలో న్యాక్ ఏపీడి రామ్, డి ఆర్ డి ఒ పిడి జ్యోతి , అదనపు డి ఆర్ డి ఒ జంగారెడ్డి , డి పి ఎం లు మహిళ స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించే వ్యక్తిని ఎమ్మెల్సీగా ఎన్నుకోండి

● ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షుడు పర్వత రెడ్డి



**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ ఫిబ్రవరి 21:** ఉపాధ్యాయ అధ్యాపకుల సమస్యల పై అవగాహన ఉన్న కూర రగోతం రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు పర్వత్ రెడ్డి అన్నారు శుక్రవారం పెద్ద శంకరంపేట మండలంలో కూర రగోతం రెడ్డికి మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు అనంతరం ఎస్టియు భవనంలో విలేకరులతో మాట్లాడారు గత ఆరు సంవత్సరాల ఎమ్మెల్సీగా ఉండి ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి రగోతం రెడ్డి అని అన్నారు అధ్యాపకుల ఉపాధ్యాయుల సమస్యలు ఎన్నో పెండింగ్లో ఉన్నాయని వాటిని పరిష్కరించే దిశగా ఎస్టీయూ పనిచేస్తుందని సమస్యలపై అవగాహన ఉన్న కూర రగుత్తం రెడ్డికి ఎస్ టి యు మద్దతిస్తుందని అన్నారు 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూర ర గోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా మాజీ అధ్యక్షులు బోండ్ల శ్రీనివాస్ విశ్రాంత ఉపాధ్యాయులు పి ఆర్ టి యు జిల్లా మాజీ గౌరవ అధ్యక్షులు రామచంద్ర చారి ఎస్ టూయూ మండల అధ్యక్షులు శ్రీనివాస్ ఆర్థిక కార్యదర్శి వెంకటేష్ ఉన్నారు

## కొండకల్ చెందిన వరుణ్ గౌడ్ షాట్ పుట్‌లో జాతీయ స్థాయిలో ఎంపిక



**తెలుగు వెలుగు ఫిబ్రవరి 21:** శంకరపల్లి మండలం కొండకల్ గ్రామానికి చెందిన వరుణ్ గౌడ్ బాసర ట్రిపుల్ ఐటీ లో మొదటి సంవత్సరం చదువుతు 11వ రాష్ట్ర యూత్ అథ్లెటిక్స్ లో రంగారెడ్డి జిల్లాకు చెందిన వరుణ్ గౌడ్ సరూర్ నగర్ స్టేడియం లో జరిగిన డిస్కస్ త్రో మరియు షార్ట్పుట్ రంగారెడ్డి జిల్లా స్థాయిలో DYSO సాయి రెడ్డి మరియు గోపి సార్ల ఆద్వర్యం లో గొల్డ్మెడల్ సాధించి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యాడు మరియు ఈ నెలలో జరిగినటువంటి 18 మరియు 19 న జరిగిన రాష్ట్రస్థాయి క్రీడలలో డిస్కస్త్రో షార్టుపుట్ లో శిల్వర్ మెడల్ సాధించాడు ప్రెసిడెంట్ బి.ఈ స్టాన్లీజాన్స్ మరియు జనరల్ సెక్రటరీ కె. సారంగపాణి గార్ల చేతుల మీదుగా సిల్వర్ మెడల్ అందుకొని జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు మార్చ్ 20 తారీఖున పాట్నా లో జరగ బోయే జాతీయ క్రీడలలో పాల్గొనడం జరుగుతుంది జాతీయ స్థాయికి ఎంపిక కావడం వల్ల వరుణ్ గౌడ్ తల్లి తండ్రులు జి. లక్ష్మణ్ గౌడ్ కల్పన సంతోషం వ్యక్తం చేస్తున్నారు

## గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నిక



**తెలంగాణ తెలుగు వెలుగు శేరిలింగంపల్లి:** గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా వి జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ ఎన్నికయ్యారు.కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాల తర్వాత గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీగా ఏకగ్రీవంగా ఎన్నికవడం చాలా సంతోషంగా ఉందని,తనపై నమ్మకంతో స్టాండింగ్ కమిటీ సభ్యులుగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ .దుద్దిల శ్రీధర్ బాబు నగర మేయర్ .గద్వాల్ విజయలక్ష్మి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దిశానిర్దేశంతో, మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి పక్క ప్రణాళికతో ముందుకు సాగుతామనరు.శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని,తమ దృష్టికి వచ్చిన ప్రతి మౌళికవసతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కాలనీ,బస్తీల అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపట్టేలా చూస్తామని తెలిపారు.

## లోక్ అదాలత్ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో సంగారెడ్డి కోర్ట్ నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీమతి జి భవాని చంద్ర గారు ఈరోజు పోలీసు అధికారుల వచ్చే నేల 8 వ తేదిన జాతియ లోకదలత్ సందర్భం గా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం నందు న్యాయమూర్తి గారు మాట్లాడుతు,రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు, భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు, ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ కేసులు తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు అన్నారు.క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టులో తమ తమ పై ఉన్నటువంటి కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలి అన్నారు.మరియు న్యాయ వదులు అందరు సహకారం అందించి ఈ లోకదళత్ నీ విజయవంతం చేయాలనీ, కక్షి దారులకు పెద్ద మొత్తంలో నష్టపరిహారం వచ్చేలా కేసులు పరిష్కరించుకోవాలని తేలిపారు.ఈ సమావేశం నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి.జి.భవాని చంద్ర గారు ,మొదటి అదనపు జిల్లా , సెషన్స్ జడ్జి శ్రీమతి కె. జయంతి గారు, 2వ అదనపు జిల్లా ,సెషన్స్ జడ్జి శ్రీ.డా.పి.పి.కృష్ణార్జున్ గారు, మూడవ అదనపు జిల్లా , సెషన్స్ జడ్జి శ్రీమతి జి.సునీత, 4వ అదనపు జిల్లా , సెషన్స్ జడ్జి శ్రీమతి లావణ్య గారు, సీనియర్ సివిల్ జడ్జి శ్రీ.ఎం.రాధా కృష్ణ చౌహన్ గారు,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ.బి.రమేష్ గారు,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఆర్.అనిత గారు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి కె.ధన లక్ష్మీ గారు అదనపు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ.సంజీవరావు పోలీసు అధికారులు,అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ శ్రీమతి మణెమ్మ,% పాల్గొన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**తెలుగు వెలుగు ప్రతినిధి టేక్మాల్ మండల్ ఫిబ్రవరి 21:** టేక్మాల్ మండల పరిధిలోని సర్మన్ కుంట తండా గ్రామపంచాయతీ లోని మండల పరిషత్ ప్రైమరీ ps స్కూలు తాండ టేక్మాల్ లో శుక్రవారం 5వ తరగతి విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులు గా చౌహన్ భూలి, ఉపాధ్యాయులుగా చౌహన్ హర్ష, మెగావత్ శరత్, చౌహన్ ధనరాజ్, బర్మవత్ అరుణ్, బర్మవత్ వెంకటేష్ లు వ్యవహరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి , సహోపాధ్యాయుడు మురళి లు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

## తెల్ల హరికృష్ణ సదాలక్ష్మీల వివాహ వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థి విద్యార్థులకు ఎగ్జామినేషన్ కిట్ల అందజేత...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ సదాలక్ష్మీల 22వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా కూకట్ పల్లి ఎల్లమ్మ బండ లోని జిల్లా పరిషత్ ఉన్నతం పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో పదవ తరగతి చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్, పోచ్, పెన్, పెన్సిల్, స్కేల్, ఎరేజర్ గల ఎగ్జామినేషన్ తిట్లను పంపిణీ చేశారు. వారితోపాటు మణికంఠ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూకట్ పల్లి ఆంధ్రప్రభ దినపత్రిక విలేకరి దాసరి రాహుల్ ప్రదీప్,బుల్లెట్ రవి, రవీందర్, అర్జున్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధా పద్మజ, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు, లక్ష్మప్ప, విట్టల్ గౌడ్, సిద్దయ్య, గోవిందు, సుధారాణి, విజయలక్ష్మి, కిరణ్మయి, స్లివారెడ్డి, అర్చన, మౌనిక, సరోజ, రజిత తదితరులకు తెల్ల హరికృష్ణ వారి బృందానికి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజక వర్గం వివేక్ నగర్ డివిజన్ నివాసం ఉంటున్న వనరస యాదగిరి మొకాళ్ళ నొప్పితో పంజాగుట్ట లోని నిమ్స్ హాస్పిటల్ లో చేరడం జరిగింది. వైద్యులు మోకాలికి బైపాస్ సర్జరీ చేయవలసిందిగా సూచించారు. వారి మనవరాలు కూకట్పల్లి లోని గొట్టేముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయంలో సంప్రదించగా కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి అప్లై చేయించగా వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లక్ష యాభై వేల రూపాయలు మంజూరు అయినవి. ఆ ఎల్ వో సి లెటర్ ను కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ మరియు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వేంకటేశ్వర రావుచేతుల మీదగా యాదగిరి మనవరాలు రీతుకి అందించడం జరిగింది .ఈ సందర్భంగా రీతు గారు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి కి, శ్రీ బండి రమేష్ గారికి GVR గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కూకట్పల్లిలో వివాహ వేడుకల్లో వడ్డేపల్లి రాజేశ్వరరావు..

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలో శనివారం జరిగిన పలు వివాహ వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. కూకట్ పల్లీ ఎన్.కె.ఎన్.ఆర్ గార్డెన్స్ లో జరిగిన తూము వాసు పటేల్, హరిత దంపతుల కూతురు కావ్య మరియు అల్లుడు ప్రణయ్ కుమార్ ల వివాహ వేడుకలో వారి ఆహ్వానం మేరకు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి కలకాలం సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని అభినందించారు.



# ఎమ్మెల్సీ పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు: కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** బ్యాలెట్ బాక్సుల తరలింపునకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు కలెక్టర్లతో వీ.సీ ద్వారా సమీక్ష జరిపిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిజామాబాద్ కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ , జిల్లాలతో కూడిన కరీంనగర్ శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సంగారెడ్డి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి క్రాంతి వల్లూరు వెల్లడించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ క్రాంతి వల్లూరు , అదనపు కలెక్టర్ మాధురి , ట్రైనీ కలెక్టర్ మనోజ్, అదనపు ఎస్పీ సంజీవ్ రావు ల తో తదితరులు ఐసీసీ జిల్లా సముదాయాల కార్యాలయం వీ.సీ హాల్ నుంచి పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ కు బ్యాలెట్ బాక్సుల తరలింపు, పోస్టల్ బ్యాలెట్, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలలో వసతులు, పోలీసు బందోబస్తు, ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, నిఘా బృందాల పనితీరు పర్యవేక్షణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత జిల్లాల కలెక్టర్లకు కీలక సూచనలు చేశారు. వీడియో సమావేశం అనంతరం కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులతో మాట్లాడుతూ, ఈ.సీ మార్గదర్శకాల ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్






కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి సదుపాయాలను సరిచూసుకోవాలని అన్నారు. షామియానాలు, తాగునీరు, వీల్ చైర్ వంటి వసతులతో పాటు, ప్రతి పోలింగ్ స్టేషన్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. పోలింగ్ ఏర్పాట్లపై చేపట్టిన చర్యల గురించి రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలు అమలయ్యేలా చూడాలన్నారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ కు తరలించాలని సూచించారు. బ్యాలెట్ పత్రాలు దెబ్బతినకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. బ్యాలెట్ బాక్సులను, మెటీరియల్ ను పీ.ఓ, ఏ.పీ.ఓలు తమ వెంట కరీంనగర్ రిసెప్షన్ సెంటర్ కు చేర్చాల్సి ఉంటుందని, వారితో పాటు సూక్ష్మ పరిశీలకులు కూడా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బ్యాలెట్ బాక్సుల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని, పోలీసు బందోబస్తు మధ్యన వాటిని తరలించాలని, సెక్టోరల్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, ఓటింగ్ పూర్తి పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేవిధంగా జాగరూకతతో విధులు నిర్వహించాలని హితవు పలికారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ జరపాలని, ఆయా పోలింగ్ కేంద్రాలలో కొనసాగే ఓటింగ్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని అన్నారు. పోలింగ్ ముగిసిన మీదట సాధ్యమైనంత త్వరగా బ్యాలెట్ బాక్సులను కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ కు చేర్చేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ ఓ పద్మజ రాణి , జడ్పీసీఈఓ జానకి రెడ్డి , సి పి ఓ బాలశౌరి ,ఈ డి ఎస్ సి కార్పోరేషన్ రామాచారి , ఆర్డీఓలు , ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై సిబ్బంది పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలి: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ఎమ్మెల్సీ ఎన్నికలు ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల కంటే విభిన్నం.ఎన్నికల నిబంధనాలపై సిబ్బంది పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలి. 26న ఉదయం 8 గంటలకే ఎన్నికల సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలి.27న ఉదయం 8 నుండి సాయంత్రం 4 వరకు ఎమ్మెల్సీ ఎన్నికలు. బ్యాలెట్ పద్ధతిలో ఎమ్మెల్సీ ఎన్నికలు. కరీంనగర్ రిసెప్షన్ సెంటర్లో బ్యాలెట్ బాక్సులు, పేపర్లు ఎన్నికల సామాగ్రి అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లది. కలెక్టరేట్లో ఎన్నికల సిబ్బందికి రెండో విడత శిక్షణ.నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి సభ్యుల ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ / జిల్లాఎన్నికల అధికారి క్రాంతి వల్లూరు ఎన్నికల సిబ్బందికి సూచించారు. సంగారెడ్డి జిల్లా పరిధిలోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలకు ఆడిటోరియంలో, మైక్రో అబ్జర్వర్లకు సమావేశ మందిరంలో వేరువేరుగా శుక్రవారం రెండవ విడత శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓ లకు బ్యాలెట్ బాక్సుల వినియోగ విధానం, వాటికి సీల్ వేయడం, పోలింగ్ ప్రారంభానికి ముందే సిద్ధం చేయడం, పోలింగ్ ముగిసిన తర్వాత సీల్ వేసే విధానం తదితర అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రత్యేకమైనవని, తడబాటు లేకుండా పోలింగ్ నిర్వహించేందుకు అవసరమైన శిక్షణను సీరియస్‌గా తీసుకోవాలని అధికారులు సూచించారు. ఎన్నికల నియమావళిని పూర్తిగా అనుసరించి , ఎలాంటి పొరపాట్లకు తావు కల్పించకూడదని సూచించారు. శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలన్నింటిని సమగ్రంగా అర్థం





చేసుకోవాలని సూచించారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, ఎమ్మెల్సీ ఎన్నికల విధానం భిన్నంగా ఉంటుందని, బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించబడే ఈ ఎన్నికలకు ఎక్కువ సమయం పట్టే అవకాశముందని వివరించారు.పోలింగ్ ప్రారంభానికి ఒకరోజు ముందుగా 26వ తేదీ ఉదయం 8.00 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు, తమ బృందాలతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని, అక్కడ పోలింగ్ సామగ్రిని ఖచ్చితంగా పరిశీలించుకోవాలని సూచించారు, పోలింగ్ 27వ తేదీ ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు



జరుగుతుందని, గడువు ముగిసిన తర్వాత క్యూ లైన్లో ఉన్న వారికి టోకెన్ నెంబర్లు అందించి ఓటింగ్ పూర్తిచేయాలని సూచించారు.. పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల పరిధిలో గుంపుగా చేరుకోవడం, ర్యాలీలు, ఊరేగింపులు నిషేధం. అధికారుల అనుమతి లేకుండా ఎవరూ కేంద్రాల వద్ద ఉండకూడదని తెలిపారు బ్యాలెట్ బాక్సులు, ఇతర మెటీరియల్‌ను చెక్‌లిస్ట్ ప్రకారం పరిశీలించుకోవాలి. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు. పోలింగ్ కేంద్రాల వద్ద సెల్‌ఫోన్లు అనుమతించబడవు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులు, పేపర్లు, సంబంధిత మెటీరియల్‌ను కరీంనగర్ రిసెప్షన్ సెంటర్‌లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులు, మైక్రోబ్సర్వర్స్ లదే అని స్పష్టంగా తెలియజేశారు. శిక్షణ కార్యక్రమం ను మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , ఈ డి ఎస్ సి కార్పోరేషన్ రామాచారి , సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్, ఆందోల్ రెవెన్యూ డివిజన్ల పరిధిలోని మండల అధికారులతో పాటు, ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్, ఓ.పీ.ఓలు ఎన్నికలసిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.

# చిల్డ్రన్స్ పార్క్ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందించండి: కార్పొరేటర్ దొడ్ల



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** చిల్డ్రన్స్ పార్క్ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పి జె ఆర్ నగర్ లో రూ. 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను మరియు రూ.1 కోటి రూపాయల అంచనావ్యయం తో చేపట్టబోయే చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి ఈ ఈ గోవర్ధన్ గౌడ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో జరుగుతున్న చిల్డ్రన్ పార్క్ మరియు మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులలో భాగంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుందని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగులతో సకల సౌకర్యాలతో నిర్మిస్తామని కార్పొరేటర్ తెలియచేసారు. ఫంక్షన్ హాల్ పేద మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలియచేసారు. ఫంక్షన్ హాల్ లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుంది అని అన్నారు. ఫంక్షన్ హాల్ మరియు చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టి ప్రజలకు త్వరలోనే అందుబాటులో కి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, అనిల్ రెడ్డి, వెంకట్ నాయక్, పోశెట్టిగౌడ్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డి ఈ ఈ రమేష్, ఏఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్‌లు పాల్గొన్నారు.



## సీనియర్ పాత్రికేయులు నిమ్మల శ్రీనివాస్‌కు అభినందనల వెల్లువ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు కూకట్పల్లి అధ్యక్షుడిగా నియమి తులైన నిమ్మల శ్రీనివాస్ ను కూకట్పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో శాలువాతో సన్మానించి లాయర్లు అభినందనలు తెలియజేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి గోవర్ధన్ రెడ్డి , మాజీ అధ్యక్షులు అర్చన పెల్లి ప్రకాష్ రావు, శ్రీనివాస్ రెడ్డి, అఖిలేష్ ,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నటరాజ్, జాయింట్ సెక్రెటరీ యాదయ్య, కోశాధికారి ఖలీల్ పాషా , మహిళా న్యాయవాద ప్రతినిధి సదాలక్ష్మి, సీనియర్ న్యాయవాదులు పరమేష్ గౌడ్, శ్రీనివాస్ సింగ్,ల తో పాటు పలువురు న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## టిడిపి యువ నాయకులు సాయి వికాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పోలీస్ అధికారులు

**ఓబులవారిపల్లి , ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** టిడిపి యువ నాయకులు సామాజిక నాయకులు ముఖరూపానంద రెడ్డి ఫౌండేషన్ సృష్టికర్త ముక్క సాయి వికాస్ రెడ్డి జన్మదిన వేడుకలు సంబరాలు అంబరాన్ని అంటాయి ఆకాశమే హద్దుగా ఈ వేడుకలు ప్రజలకు కనువిప్పు కలిగేలా కనువిందు చేశాయి ఐదు మండలాల కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అందులో ప్రత్యేక ఆహ్వానితులుగా రైల్వే కోడూరు సిఐ వెంకటేశ్వర్లు ఓబులవారిపల్లి ఎస్సై మహేష్ లు పుష్పగిచ్చి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అంతేకాకుండా భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ముక్కారూపానంద రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):-** వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా గురువారం మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి గారు బ్రహ్మోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు.ఫిబ్రవరి 23 నుంచి మార్చి 5వ తేదీ వరకు రాయచోటి పట్టణంలోని గాంధీ బజార్ నందు ఉన్న వీరభద్ర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా శ్రీ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా మంత్రివర్యులు వీరభద్రస్వామి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు.

## రాష్ట్ర వైసీపీ మహిళా విభాగం కార్యదర్శిగా చెన్నూరుకు చెందిన దాదిరెడ్డి భాగ్యమ్మ

**చెన్నూరు,ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ నియామకాలును రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టారు. ఇందులో భాగంగా చెన్నూరు మండలం బలిసింగాయపల్లి గ్రామానికి చెందిన దాదిరెడ్డి భాగ్యమ్మను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం కడపలోని జిల్లా వైయస్సార్సీపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి చేతులు మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. రాష్ట్రస్థాయిలో మహిళా విభాగం కార్యదర్శిగా నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రి రాష్ట్ర వైయస్సార్సీపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి కడప జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి. కమలాపురం నియోజకవర్గం వైయస్సార్సీపి ఇన్చార్జి పోచం రెడ్డి నరేన్ రామాంజనేయులు రెడ్డికి రాష్ట్ర వైయస్సార్సీపి నాయకులు మహిళా విభాగం మహిళలకు కడప జిల్లా వైయస్సార్సీపి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కడప పార్టీ కార్యాలయంలో జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ని శాలువా కప్పి పుష్పగుచ్చంతో అభినందించారు. వైఎస్ఆర్సిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి దాదిరెడ్డి భాగ్యమ్మ మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తానని ఆమె అన్నారు.



# ఝురాసంఘం జాతరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

**● జాతర ఏర్పాట్లలో ఎలాంటి లోటు పాట్లు ఉండొద్దు ● జాతరలో ప్లాస్టిక్ వాడకం పై పూర్తిగా నిషేధించాలి ● జాతరలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి ● జాతరలో శానిటేషన్ సమస్య తలెత్తకుండా చూడాలి ● తాగునీటి వసతి, మరుగుదొడ్ల ఏర్పాటు ,జాతర పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలి ● భక్తుల సంఖ్యకు అనుగుణంగా క్యూలైన్లు ఏర్పాటు చేయాలి ● ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు భక్తుల రద్దీకి తగ్గట్లు ఏర్పాటు చేయాలి ● జాతర ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నాలుగు రోజులపాటు జరిగే ఝురాసంఘం కేతకి సంగమేశ్వర స్వామి జాతరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. ఝురాసంఘం కేతకి సంగమేశ్వర స్వామి జాతరకు సంబంధించి ఏర్పాట్లపై శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో జాతరలో చేస్తున్న ఏర్పాట్లను అధికారులు కలెక్టర్ వివరించారు. జాతరకు సుమారు రెండు లక్షల పైచిలుకు భక్తులు తెలంగాణ కర్ణాటక మహారాష్ట్ర ల నుండి వచ్చే అవకాశం ఉన్నందున భక్తుల రద్దీకి అనుగుణంగా జాతర ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. జాతర సందర్భంగా ఆర్టీసీ అధికారులు ఆయారూట్లలో ప్రత్యేక బస్సు సర్వీస్ లో నడపాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో జాతర కు ప్రజలు వచ్చే మార్గాలలో రోడ్ల మరమ్మత్తు పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగ కుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. గ్రామీణ మంచినీటి సరఫరా మిషన్ భగీరథ ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు తాగునీటి వసతి ఏర్పాట్లు, పంచాయతీ రాజ్ శాఖ తరుపున మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని ప్రస్తుతం ఉన్న మరుగుదొడ్లకు అవసరమైన మరమత్తు పనులు చేపట్టడంతో పాటు తాత్కాలిక మరుగుదొడ్లు సైతం ఏర్పాటు చేయాలని, రన్నింగ్ వాటర్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో జాతరలో శానిటేషన్ పనులు పర్యవేక్షించాలన్నారు జాతర సమయంలో జాతర పూర్తయిన తర్వాత జాతర జరిగిన ప్రదేశం మొత్తం శానిటేషన్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆలయపు సమీపంలో భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని చాలువ పందేలు ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ అధికారులకు ఆదేశించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బద్దో బస్సులు ఏర్పాటు చేయాలని నిరంతరం సీసీ కెమెరాలుతో జాతరలో నిఘా ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేయాలని, జాతరకు వచ్చే ప్రజల్లో తప్పిపోయిన చిన్నపిల్లల ను వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడం కోసం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి క్యాంపు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జాతర ప్రదేశాలలో ప్రత్యేక హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది 24 గంటల పాటు క్యాంపులో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని వైద్యధికారులను కలెక్టర్ ఆదేశించారు. జాతరలో 24 గంటల పాటు విద్యుత్ సౌకర్యం కల్పించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ట్రాన్స్కో సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. జాతరకు వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాలను ఎంపిక చేయాలని ఆ వివిధ మార్గాలలో వచ్చిన భక్తులు పార్కింగ్ చేసుకునేలా ప్రత్యేక స్థలాలను కేటాయించాలని అధికారులకు సూచించారు. భక్తులు ఆలయం వరకు వాహనాల్లో రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆలయం సమీపంలో గ్రామంలోని ప్రధాన రోడ్డులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందు అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పోలీస్, రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జాతర సందర్భంగా ఆలయ సందర్శనకు వచ్చి వీఐపీలకు, సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో దర్శన ఏర్పాట్లు చేయాలన్నారు.జాతర విధులకు కేటాయించిన సిబ్బంది అందరూ తమ కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించి జాతరను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశం లో , ట్రైనీ కలెక్టర్ మనోజ్, డి ఆర్ ఓ పద్మజ రాణి, డి పి ఓ సాయిబాబా, మిషన్ భగీరథ్ రఘువీర్, ఈ ఈ పి ఆర్, జగదీష్, జహీరాబాద్ ఆర్ డి ఓ రాం రెడ్డి, టెంపుల్ శివరుద్రప్ప, ఆయా మండల ఎంపిడిఓ లు, ఎంపీఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## స్టేట్ బ్యాంకు ఉద్యోగస్తుల నిరసన



**ఆదోని ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** కర్నూలు జిల్లా ఆదోని భారతీయ స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాం చ్ ముందు శుక్రవారం సాయంత్రం బ్యాంకు ఉద్యోగస్తులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మార్చ్ 24 ,25 తేదీలలో చేపట్టే ఆల్ ఇండియా బ్యాంకుల సమ్మెను విజయవంతం చేయాలని యునైటెడ్ ఫోరం బ్యాంక్ యూనియన్ నేతలు పిలుపునిచ్చారు. బ్యాంకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పలు దఫాలుగా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ దృష్టికి సమస్యలు తీసుకెళ్లిన స్పందన లేకపోవడంతో విధి లేని పరిస్థితుల్లో సమ్మెకు దిగినట్లు యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు కె. రవికుమార్, ఆర్ రాజశేఖర్, ఎం సి బి ఈ నాయకులు మరియు నాగరాజు, హరినాథ్, గాయత్రి, ఏఐబీఈఏ నాయకులు మాట్లాడుతూ అన్ని బ్యాంకులలో పని ఒత్తిడి తగ్గించేందుకు తగిన స్థాయిలో నియమకాలు చేపట్టాలని ఐదు రోజుల పని దినాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న వివిధ సమస్యలను తక్షణం పరిష్కరించాలని అవుట్ సోర్సింగ్ పై ఉద్యోగ నిమకాలను బంద్ చేయాలని కోరారు. వివిధ డిమాండ్లను సాధించుకునేందుకు చేపట్టిన రెండు రోజుల బ్యాంకు సమ్మెను అన్ని బ్యాంకుల ఉద్యోగ సంఘాలు కలిసికట్టుగా పనిచేసే విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐబీఏ నాయకులు ఏఐబిఓసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సబ్సిడీ లోన్లు మంజూరు చేయాలి

**● కార్పొరేషన్ లోన్ల విషయంలో రాజకీయా జోక్యం లేకుండా చూడాలి**

**● చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎం. కారన్న**



**పత్తికొండ ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** ప్రభుత్వం అందిస్తున్న కార్పొరేషన్ రుణాలను అర్హుడైన ప్రతి ఒక్కరికి అందించి,రాజకీయ జోక్యం లేకుండా చూడాలి అని చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎం. కారన్న అన్నారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు సబ్సిడీ లోన్లు ఇవ్వాలని, గత నెలలో ఆన్లైన్ ప్రాతిపదికన విడుదల చేసింది అన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన బీసీ వర్గాలకు సంబంధించిన లోన్లు సబ్సిడీల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేయవలసి ఉండగా మండలానికి కేవలం వందలోపే బీసీ లోన్లను కేటాయించడం వెను ఆంతర్యం ఏమిటని చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎం కారన్న ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా వెనుకబడిన బీసీలు వేలాది సంఖ్యలో ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం కేవలం మండలానికి 10 ,15 నుండి 100 లోపే కేటాయించడం పట్ల ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. బీసీ కార్పొరేషన్ లోన్లకు వేలాది సంఖ్యలో అప్లై చేసుకున్న అర్హులైన బీసీ లందరికీ సబ్సిడీ లోన్లను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లాలో కూడా వేల సంఖ్యలో బీసీలు సబ్సిడీ లోన్లకు అప్లై చేసుకున్నారని అర్హులైన వారందరికీ లోన్లు మంజూరు చేయాలన్నారు. పక్షపాత ధోరణి వ్యవహరిస్తే జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. బీసీ కార్పొరేషన్ లోన్లు మండలానికి క్రమబద్ధీకరణ సంఖ్య కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సబ్సిడీ లోన్లు అందించి పేద మధ్యతరగతి బీసీలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## పీజీ కామన్ ఎంట్రెన్స్ పరీక్షలు రద్దు చేయాలి

**● ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో నిరసన**




**అనంతపురం ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** రాష్ట్రవ్యాప్తంగా పీజీ విద్యార్థులకు సంబంధించిన కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్ ను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ప్రధాన ద్వారం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్దు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు తరిమెల గిరి, యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు శివారెడ్డి, వంశి మాట్లాడుతూ! యూనివర్సిటీలలో పీజీ అడ్మిషన్లకు సంబంధించి కామన్ ఎంట్రన్స్ టెస్ట్ను రద్దు చేస్తామని యువగలం పాదయాత్రలో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి హామీ ఇచ్చారని అన్నారు. ఈ పీజీ ఎంట్రన్స్ టెస్ట్ వల్ల యూనివర్సిటీలలో పీజీ ప్రవేశాలు పూర్తిగా తగ్గిపోయాయని దీనివల్ల విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పూర్తిగా పీజీ ఎంట్రన్స్ టెస్ట్ను రద్దుచేసి యూనివర్సిటీలకి అడ్మిషన్లు చేసుకునేలా ప్రణాళిక రూపొందిస్తామని అన్నారు అని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చక పీజీ ఎంట్రన్స్ టెస్ట్ రద్దు చేయకుండా తిరిగి నిర్వహించేలా ప్రణాళిక రూపొందించారని దీనిపై మీ వైఖరి ఏంటని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వంలో తీసుకొచ్చినటువంటి ఈ కామన్ పీజీ ఎంట్రెన్స్ టెస్ట్ వల్ల రాష్ట్రంలోయూనివర్సిటీలకు పూర్తిగా అడ్మిషన్ తగ్గిపోయాయని డిపార్ట్మెంట్లకు డిపార్ట్మెంట్ లే మూసివేసే పరిస్థితి నెలకొందని అన్నారు. ఇందులో భాగంగానే శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో దాదాపు నాలుగైదు డిపార్ట్మెంట్లో మూతపడ్డాయి అన్నారు. అలా కాకుండా ఇప్పుడు పూర్తిగా పీజీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ రద్దు చేసి యూనివర్సిటీలకే అడ్మిషన్లు చేసుకునేలా పూర్తి అధికారాలు అప్పగిస్తే యూనివర్సిటీ పరిధిలో జరుగుతున్న టెస్టుల వల్ల అక్కడున్న లోకల్ విద్యార్థులకు ఉపయోగపడుతుందని అన్నారు. అలాగే స్పాట్ అడ్మిషన్లకు సంబంధించి విద్యార్థులు పిజి ప్రవేశాలు చేసుకోవడం వల్ల యూనివర్సిటీలో ఆర్థికంగా బలోపేతమయితాయని అన్నారు. కాబట్టి ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు స్పందించి పీజీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పీజీ ప్రవేశాలకు సంబంధించి యూనివర్సిటీల వైస్ ఛాన్సర్లకు పూర్తి అధికారాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సోము, సాయి, శ్రీకాంత్, అభిషేక్, అశోక్, ప్రుధ్వి, అజయ్, మహేష్, తిరుమలేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి సేవలో ఐజిపి మోహన్ రావు

**● ఆలయ అతిథి మర్యాదలతో సత్కారం**



**ఉరవకొండ ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** రాష్ట్ర ఐజిపి మోహన్ రావు సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సేవలో తరించారు. దేవస్థాన పూజారులు పూర్ణకుంభంతో మేళ తాళాల మధ్య స్వాగతించారు. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆయన పేరిట ప్రత్యేక అర్చనలు జరిపించారు. మోహన్ రావు ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. పాదమే దైవంగా శ్రీ లక్ష్మీ నరసింహుడు పూజలు అందుకుంటున్నారని తెలిపారు. పాదం కడిగిన నీరు పెన్నా నది ఒడ్డున కలిసిపోతుందన్నారు. కోర్కెలు ఫలించాలంటే ప్రతి చోట కోర్కెలు తీరిన తర్వాత మొక్కుబడులు చెల్లిస్తారు. అయితే స్వామివారికి మంగళవారం రోజున కోర్కెలు నివేదించి ఆకు పూజలు చేయిస్తే కోర్కెలు ఫలిస్తాయని తెలిపారు. అనంతరం దేవస్థాన సిబ్బంది మోహన్ రావుకు పూలమాలలు వేసి సెలవుల కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఎస్సై జనార్దన్ నాయుడు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖకు "మ్యాగి" సేవలు అభినందనీయం

● జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు



**రాయచోటి ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** పోలీస్ జాగిలం "మ్యాగి" 11 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించి, పలు కీలక విధులను సమర్ధవంతంగా నిర్వర్తించడం అభినందనీయమని, జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ కార్యాలయంలోని వేదిక దగ్గర "మ్యాగి" పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మర్డర్లు, రేప్ లు, దొంగతనం చేసిన వారిని గుర్తించడంలో నేర్పరిగా పేరున్న జర్మన్ షెఫర్డ్ జాతికి చెందిన జాగిలం "మ్యాగి" ని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు పూలమాల వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సుదీర్ఘ కాలంపాటు పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి, పదవీ విరమణ సందర్భంలో కూడా సంపూర్ణ ఆరోగ్యం తో, చురుగ్గా ఉండేలా కంటికి రెప్పలా చూసుకున్న హ్యాండ్లర్ బి.మణిగండన్ ను, (ఏ.ఆర్, హెచ్ సి. 849) జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, పూలమాలవేసి శాలువా కప్పి సన్మానించారు, ముమ్ముందు కూడా జాగ్రత్తగా "మ్యాగి ని" చూసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. జాగిలాలతో అనుబంధం భావోద్వేగాలతో కూడుకుని ఉంటుందని ఎస్పీ తెలిపారు. సమర్ధవంతంగా విధులు నిర్వహించి ప్రశంసలు పొందడం అభినందనీయమన్నారు. శుక్రవారం పదవీవిరమణ పొందిన అన్నమయ్య జిల్లా పోలీసు జాగిలం "మ్యాగి" ఉద్యోగ సేవలు ఇలా ఉన్నాయి.ఈ జాగిలం పేరు మ్యాగి. ఇది జర్మన్ షపర్డ్ జాతికి చెందినది. ఈ జాగిలం యొక్క పుట్టిన తేది (23-10-2013) దీని వయస్సు 11 సంవత్సరాలు, ఈ జాగిలం ఉద్యోగ సర్వీస్ 9 సంవత్సరాలు అయినప్పటికీ, 2 సంవత్సరాలు అదనంగా విధులు నిర్వర్తించింది.ఈ జాగిలం 2014 వ సంవత్సరంలో మొయినాబాద్, హైదరాబాద్ నందు ఇంటలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ వారి వద్ద ట్రాకర్ విభాగంలో 8 నెలలు శిక్షణ పొందింది.ఈ జాగిలం 6 సంవత్సరాలు, చిత్తూరు జిల్లాలో విధులు నిర్వర్తించింది. 2022 లో జిల్లాల పునర్విభజన నేపథ్యంలో అన్నమయ్య జిల్లాకు బదిలీపై వచ్చి విధులు నిర్వర్తించింది.ఈ జాగిలం 2015 వ సంవత్సరంలో చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం దిగువపూనేపల్లి గ్రామం నందు రేప్ మరియు మర్డర్ కేసును చేదించినందుకు గాను, అప్పటి అనంతపురం రేంజ్ డీఐజీ చేతుల మీదుగా, 250/- రూపాయల క్యాస్ రివార్డ్ తీసుకోవటం జరిగింది.ఈ జాగిలం రాష్ట్రస్థాయిలో రెండు సార్లు సెలెక్ట్ అయ్యి మన రాష్ట్రం తరపున ట్రాకర్ విభాగం నందు 2016వ సం,, మైసూర్ లో మరియు 2017వ సం,, చెన్నై లో ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్ లో పాల్గొంది.ఈ జాగిలం చిత్తూరు జిల్లాలోని తవనంపల్లి నందు మర్డర్ కేసును క్షణాల్లో చేదించి ముద్దాయిని పట్టించినందుకు గాను, అప్పటి చిత్తూరు జిల్లా ఎస్పీ మ్యాగి ని" మెడల్ తో సన్మానించి జిల్లా పోలీసు కార్యాలయం చుట్టూ బ్యాండు మేళాలతో ఊరేగించటం జరిగింది.జాగిలం మ్యాగికి 2016వ సం,, లో గణతంత్ర దినోత్సవం డాగ్ షో లో భాగంగా "మ్యాగి" యొక్క పనితనాన్ని మెచ్చుకొని అప్పటి చిత్తూరు జిల్లా కలెక్టర్ గారు, 1 లక్ష రూపాయల చెక్కును అందించటం జరిగింది. ఈ నగదును వృధా చేయకుండా చిత్తూరు జిల్లా డాగ్ కెనాల్ పునరుద్ధరణకు ఉపయోగించారు.ఈ జాగిలం అన్నమయ్య జిల్లా నందు ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చిన్న ఓరంపాడు గ్రామంనందు జరిగిన మర్డర్ కేసును క్షణాల్లో చేదించి, పోలీసు ఉన్నతాధికారుల ప్రశంసలను పొందింది.ఈ జాగిలం అన్నమయ్య జిల్లాకు బదిలీపై వచ్చిన తర్వాత, గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా "డాగ్ షో" చేస్తూ.. పిల్లల కేరింతల మధ్య, చూపరులను ఆకట్టుకుంటూ అధికారుల మన్ననలు పొందింది.మ్యాగి" పదవీ విరమణ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) యం.వెంకటాద్రి, ఏవో, బి.క్రిష్ణుడు, ఆర్ఐ లు, వి.జె.రామక్రిష్ణ, టి.జాన్ జోషఫ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, పి.రాజారమేష్, ఆర్ఎస్ఐ లు, డిపిఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది మరియూ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# వేసవికాలం వరిలో సమగ్ర సస్యరక్షణ చర్యలు

● మండల వ్యవసాయ అధికారి, సాయికుమార్

**బొమ్మనహాల్ ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** రబీ 2024-25 సంవత్సరానికి బొమ్మనహాల్ మండల పరిధిలోని, వరి పంట 1200 ఎకరాలలో సాగులో ఉంది.ప్రస్తుతం వరి పంట నాటుదశ నుండి కంక ఏర్పడే దశలో సాగులో ఉంది.వరి పంటను ఆశించే పురుగుల ఉధృతిని, మరియు తెగుళ్ల నివారణకై,సమగ్ర సస్యరక్షణ పద్ధతులు మరియు పోషకాల సమతుల్యతను రైతులు పాటించడం చాలా అవసరం, ముఖ్యంగా వరి పంటలో కాండం తొలుచు పురుగు,సుడిదోమ,ఆకు నల్లి,కంకి నల్లి,అగ్గి తెగులు, మరియు కాండం కుళ్ళు తెగులు ఆశించే అవకాశముందని,మండల వ్యవసాయ అధికారి, సాయికుమార్,తెలిపారు,**కాండం తొలిచే పురుగు::** నారుమడి దశ నుంచి పిలకల దశ వరకు ఆశించడం జరుగుతుంది, కాండం లోపల చేరి తినడం వల్ల తెల్ల కంకులు వస్తాయి.నారు కొనలు తుంచి నాటుకోవడం వల్ల దీని ఉద్రితిని తగ్గించవచ్చును, నివారణకై క్లోరిఫైరిఫాస్ 2.5 మి.లీ, లేక ఆసిఫేట్ 1.5 గ్రా.లు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.చిరు పొట్ట దశలో ఎకరాకు కార్టప్ హైడ్రోక్లోరైడ్ 4%+% గుళికలు ఎకరానికి 8 కిలోలు లేదా కార్బోఫ్యూరాన్ 3%+% గుళికలు 10 కిలోలు ఎకరానికి వాడాలి,**సుడిదోమ::** పిలక దశలో దుబ్బుల నుంచి రసాన్ని పీలుస్తాయి.పైరు సుడులు సుడులుగా ఎండిపోతుంది. నివారణకై మోనోక్రోటోఫాస్ 2.2 మి. లి.లేదా పైమెట్రోజైన్ 0.6 గ్రా. లీటర్ నేటికీ కలిపి పిచికారి చేయాలి. మరియు ఆకు నల్లి నివారణకు డైకోఫాల్ 5 మి.లి.ఒక లీటర్ నీటికి చొప్పున పిచికారి చేయాలి. ప్రస్తుతం ఎండాకాలంలో తెగుళ్లు ఆశించడం కాస్త తక్కువగానే ఉంటుంది.ముఖ్యంగా అగ్గి తెగులు, మరియు మెడ విరుపు తెగులు నివారణకు ప్రొపికోనజోల్ లేదా హెగ్జాకోనజోల్ 2 మి.లి.చొప్పున ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.నత్రజని ఎక్కువ అయినప్పుడు తెగులు త్వరగా అభివృద్ధి చెంది ఎక్కువ నష్టం కలగజేస్తుంది.పొలం గట్లపై ఉండే కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తీసి శుభ్రం చేసుకోవాలి.మురుగు నీరు బయటకు తీయడం ద్వారా తెగుళ్ళు మరియు పురుగుల అభివృద్ధిని అదుపులో ఉంచవచ్చు.నత్రజని ఎరువును సిఫార్సుకి మించి వేయరాదు,పిచికారికి ముందే పొలంలోని నీటిమట్టం బాగా తగ్గించాలి,ఈ విధంగా పురుగులు మరియు తెగుళ్లు నివారణకు సస్యరక్షణ చర్యలు పాటించి అధిక దిగుబడులు పొందాలని రైతులకు తెలియజేయడమైనదని,మండల వ్యవసాయ అధికారి సాయికుమార్ తెలిపారు,



# మా పొలానికి దారేది !

● కబ్జాకు గురైన దారి ● దారి అడిగితే దాడులు చేస్తున్న అగ్రవర్ణాల భూకబ్జాదారులు ● హైకోర్టు ఆదేశాలను బేఖాతర్ చేస్తున్న అధికారులు

● లబోదిబోమంటూ మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేసిన బాధితులు రాజమోహన్ రెడ్డి,సుభాన్



**రైల్వే కోడూరు ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** రైల్వే కోడూరు మండల పరిధిలోని ఓవనపల్లి కొత్తపల్లి గ్రామానికి చెందిన బాధితులు రాజమోహన్ రెడ్డి, సుభాన్ లకు పూర్వీకుల నుండి వచ్చిన చిరు ఏడు ఎకరాల వ్యవసాయ సాగుభూమికి వెళ్లే రస్తా కబ్జాకి గురవడంతో సాగుకు నోచుకోలేక లబోదిబోమంటూ గౌరవ హైకోర్టును 2016లో బాధితులు ఆశ్రయించడం జరిగిందని మీడియా ముందు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల వివరాల మేరకు 2016 సంవత్సరం లో కొత్తపల్లిలోని అగ్ర వర్ణ సామాజిక వర్గానికి చెందిన కొంతమంది భూస్వాములు తమ స్వలాభం కోసం పూర్వీకుల నుండి వచ్చే బండ్లబాట రస్తాను కబ్జా చేసి వారి పొలం లో కలుపుకొని బాధితులకు రస్తా లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఈ 14 ఎకరాలతో పాటు సుమారు నాలుగు కుటుంబాల వ్యవసాయ సాగు భూములు కూడా ఉన్నాయని తెలిపారు. కానీ వారు ఈ భూకబ్జాదారుల వేధింపులకు తాళలేక బయటికి రావడం లేదని తెలియజేశారు. 2016వ సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గౌరవ హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని, గౌరవ హైకోర్టు క్షుణ్ణంగా పరిశీలించిన పిమ్మట, గౌరవ హైకోర్టు 2025 వ సంవత్సరం జనవరి 30వ తేదీన తీర్పునిస్తూ రస్తాకు సంబంధించిన బాధితులను పిలిపించి సమస్యను పరిష్కరించవలసిందిగా వెల్లడించినట్లు వారు మీడియా ముందు తెలిపారు. ఈ విషయంపై సంబంధిత అధికారులను సంప్రదించగా త్వరలో మీ సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారని చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న భూకబ్జాదారులు గురువారం రాత్రి బాధితులపైన, వారి కుటుంబ మహిళలపై దాడి చేశారని తెలిపారు. వెనువెంటనే దాడి విషయం రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా విచారించి కేసు నమోదు చేస్తామని పోలీస్ అధికారులు తెలియజేసినట్లు బాధితులు మీడియా ముందు వారి బాధను వెలబుచ్చారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గౌరవ హైకోర్టు తీర్పును గౌరవించి మా యొక్క సమస్యను పరిష్కరించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# చైనాలో ప్రారంభానికి ముందే రిజర్వేషన్ ఫీజు వసూళ్ళు

● పుస్తకాలను డోర్ డెలివరీ చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యులు ● అనంతపురంలో జొమాటో పద్ధతుల్లో పుస్తకాలు డోర్ డెలివరీ ● విద్యా మాఫియా పై డీఈవో స్పందన కరువు

**అనంతపురం ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** అనంతపురం శ్రీ చైతన్య,నారాయణ కార్పొరేట్ విద్యాసంస్థలలో ముందస్తు అడ్మిషన్లు చేస్తూ రేపు సంవత్సరం ఫీజు ఇప్పుడే రిజర్వేషన్ కట్టించుకుంటున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తోంది. విద్యా మాఫియా పై నిరోధించే దిశగా చర్యలు తీసుకోవటంలో డీఈఓ చోద్యం చూస్తున్నారు అంటూ నేతలు ధ్వజమెత్తారు. నీలం రాజశేఖర్ రెడ్డి భవనం నందు పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి మాట్లాడుతూ జిల్లాలో శ్రీ చైతన్య నారాయణ భాష్యం కార్పొరేట్ విద్యాసంస్థలు యాజమాన్యులు విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ఇప్పటినుంచే రేపు సంవత్సరానికి సంబంధించి ఇప్పుడే విద్యార్థుల తల్లిదండ్రుల నుండి 5వేల రూపాయలు రిజర్వేషన్ డబ్బులు వసూలు చేస్తూ, పుస్తకాలు కొనుక్కోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు హుకుం జారీ చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రారంభ సమయానికి ఇంకా నాలుగైదు నెలలు గడువు ఉన్నప్పటికీ ఫిబ్రవరి మాసం నుంచే విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి డబ్బులు వసూలు చేస్తూ పుస్తకాలు కొనుగోలు చేయాలని కార్పొరేట్ విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలను జొమాటో స్విగ్గీ ఫ్లిప్కార్ట్ ఇలాంటి వాటిలో పుస్తకాలను ఇళ్లకు పంపిస్తామని కార్పొరేట్ విద్యాసంస్థలు ఒక మాఫియా లాగా చేస్తున్నారు.. పుస్తకాలు విద్యాసంస్థలలో అమ్మితే జిల్లా విద్యాశాఖ అధికారులు వాటిని పట్టుకొని విద్యాసంస్థలకు ఫైన్లు వేస్తూ రూపంలో సీజ్ చేస్తున్నారని ఇలా ఆన్లైన్ ద్వారా ఇళ్లకు పంపితే ఎవరు ఏమి చేయలేరని పద్ధతుల్లో కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యులు ఒక మాఫియాను అనంతపురంలో తెరలేపారు, జిల్లా డీఈవో గారు దీనిపైన స్పందించి తక్షణమే విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ప్రతి విద్యార్థితో రేపు సంవత్సరానికి సంబంధించి ఇప్పుడే రిజర్వేషన్ ఫీజు వసూలు చేస్తున్నారు.. కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యులు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న చిన్న చితక ఉద్యోగస్తులను ఎండలను సైతం లెక్కచేయకుండా ప్రతి ఏరియాలలో కాలనీలలో మండల కేంద్రాలలో పట్టణ కేంద్రాలలో ఇంటింటికి తిరుగుతూ అడ్మిషన్లు ప్రారంభిస్తున్న జిల్లాలో ఉన్న ఎంఈఓ లు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. తక్షణమే ముందస్తు అడ్మిషన్లు ఆపాలని, రేపు విద్యా సంవత్సరం సంబంధించి రిజర్వేషన్ ఫీజు వసూలు చేస్తున్న విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని, పుస్తకాలు ఇప్పుడే కొనుగోలు చేస్తున్న విద్యాసంస్థలపై జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో గారు ఈ మూడు సంఘటనల పైన విచారణ జరిపించి తక్షణమే విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. త్వరలో డీఈఓ గారికి ముందస్తు రిజర్వేషన్ ఫీజు కట్టించుకున్న రిసిప్ట్ల పుస్తకాలు కొనుగోలు చేసిన ఆధారాలు, ఆన్లైన్ ద్వారా డోర్ డెలివరీ చేస్తున్న పుస్తకాలతో సహా అందజేస్తామని తెలిపారు. ఇప్పటికైనా కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల ముందస్తు అడ్మిషన్లు రిజర్వేషన్ ఫీజులు పుస్తకాలు కొనుగోలు ఆపకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల ఎదుట ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ జిల్లా కార్యవర్గ సభ్యులు వినోద్ కుమార్ నాయకులు పవన్ రోహిత్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు






# సారా తయారీ మానకుంటే పీడీ యాక్ట్ అమలు చేస్తాం

**పత్తికొండ రూరల్ ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):**గిరిజన గ్రామాల్లో నాటుసారా తయారీ మానకుంటే మాత్రం వారిపై పీడియాకు అమలు చేసి గ్రామ బహిష్కరణ చేస్తామని ఎక్సైజ్ సీఐ విశ్వేశ్వరరావు, ఎస్సై సాయి ప్రదీప్ తెలిపారు. శుక్రవారం కర్నూలు జిల్లా తుగ్గలి మండలం రోల్లపాడు తండా లో ఎక్సైజ్ శాఖ అధికారులు విస్తృత దాడులు నిర్వహించారు. అక్కడ సారాకు ఉపయోగించే 800 లీటర్ల బెల్లముట ధ్వంసం చేశారు.అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించి నాటు సారా తయారీని మానుకోవాలని లేదంటే పీడీ యాక్ట్ అమలు చేసి గ్రామ బహిష్కరణ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవియన్స్ డే. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కర్నూలు ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ వారి యొక్క సమస్యల పరిష్కారం కొరకు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో "పోలీస్ వెల్ఫేర్ డే" (గ్రీవియన్స్ డే) ను నిర్వహించారు. శుక్రవారంజిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు మరియు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు వారి యొక్క సమస్యల గురించి ( ట్రాన్స్ఫర్స్, రిక్వెస్టు, మెడికల్ సమస్యలు) జిల్లా ఎస్పీ కి విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ వారి సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతానని సిబ్బందికి భరోసా కల్పించారు.సిబ్బంది వారి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి గ్రీవియన్స్ డే ను ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# వడదెబ్బపై ప్రజలకు అవగాహన ర్యాలీ



**బొమ్మనహాల్ ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** మండల పరిధిలోని, శ్రీధరఘట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, వైద్యాధికారులు, డాక్టర్ కుమార్ రాజా,డాక్టర్ గీతా భార్గవి,వారి ఆధ్వర్యంలో,వడదెబ్బపై ప్రజలకు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ, ఈ సంవత్సరం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నదని ప్రజలు ఎండకు తిరగరాదు,దాని వలన వడదెబ్బ తగులుతుంది, అలాంటి వ్యక్తులకు,కళ్ళు తిరగడం, వాంతులు రావడం, అలసట,నీరు ఎక్కువగా దప్పిక కావటం,నీరసం, మొదలయిన, డీ హైడ్రేషన్ లక్షణాలు కనపడతాయి,అప్పుడు అలాంటి వారికి వెంటనే కొబ్బరి నీళ్లు,మజ్జిగ ,గంజి,ఓ.ఆర్.ఎస్, ద్రావణం తాగడం ద్వారా వడదెబ్బ నుండి కాపాడుకోవచ్చు అన్నారు, ఈ కార్యక్రమంలో,శివ ప్రసాద్ ఎంపీహెచ్ఈఓ,విజయభారతి, హెల్త్ ఎడ్యుకేటర్ ఉమాదేవి,హెల్త్ సూపర్వైజర్,భారతి,ఆశ కార్యకర్తలు,గ్రామప్రజలు,పాల్గొన్నారు,

# జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

**పత్తికొండ ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** మార్చి 8వ తేదీ నిర్వహించే జాతీయా లోక్ అదాలత్ ను జయప్రదం చేయాలని పత్తికొండ ఇన్చార్జి జడ్జి ఏపీఎస్ శ్రీవల్లి తెలిపారు.శుక్రవారం కర్నూలు జిల్లా పత్తికొండ న్యాయవాదుల సంఘం భవనంలో ఆమె న్యాయవాదులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.రాజీ కాబడే పరిష్కారం అయ్యే కేసులను న్యాయవాదులు తమ కక్షిదారులకు ఒప్పించి కేసులు పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్, సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఒత్తిడి జయిస్తే - విజయం మన సొంతం: రొటేరియన్ నాగేశ్వర్ రెడ్డి



**పులివెందుల ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ త్రివేణి అధ్యక్షతన పరీక్షలు - మానసిక ఒత్తిడి అనే అంశం పై శుక్రవారం విద్యార్థిని లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖ వ్యాఖ్యాత రొటేరియన్ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పరీక్షలు అంటే భయం వీడితే విజయం మన సొంతం అవుతుంది అని ఆయన పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి రీల్ హీరోలకు కాకుండా రియల్ హీరోలైన మన తల్లిదండ్రులకు ప్రాధాన్యత ఇవ్వాలని, కొంతమంది కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరిన వారి గురించి భౌతికంగా దివ్యాంగురాలు అయిన ఐఏఎస్ బాల లత, అక్షయ కుమార్ ఐపీస్, కృష్ణతేజ ఐఏఎస్ లు విజేతలైన వారి గురించి,వారు శ్రమించిన విధానాన్ని వివరించారు.పరీక్షలు ఎలా రాశావాని పబ్లిక్ అడుగుతారు కాబట్టి వీటిని పబ్లిక్ పరీక్షలు అంటారు అని ఆ సమయంలో సహజం గానే విద్యార్థి పై ఒత్తిడి పెరుగుతుంది. ఒత్తిడి మంచిదే గాని పరీక్షలపై ప్రభావం చూపేలా ఉండకూడదు అని, తల్లిదండ్రులు కూడా పరీక్షలు అనే భయాన్ని విద్యార్థి పై పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఒత్తిడి కి గురికాకుండా తగిన సమయాన్ని విశ్రాంతి, నిద్ర,కొంత సమయాన్ని పరీక్షలకు కేటాయిస్తూ పరీక్షలకు వెళ్లే ముందు ఎలాంటి గందరగోళం కి గురి కాకుండా కొత్త విషయాలు కాకుండా ఇంతవరకూ ఏవైతే బాగా చదివి ఉంటామో అవే మరోసారి జ్ఞాపకం తెచ్చుకోవడం ఎంతో ప్రయోజనం అన్నారు. అలాగే పరీక్షల సమయంలో తీసుకోవలసిన మసాలాలు, జంక్, ఫాస్ట్ ఫుడ్, శీతల పానీయలు కాకుండా, మజ్జిగ, టెంకాయ నీరు, సులువుగా జీర్ణం అయ్యే ఆహారాలు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది అన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపక బృందం రామచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలి

**● కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి**



**కడప ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** సమాజ అభివృద్ధికి రైతుల సంక్షేమమే ప్రాధాన్యతగా తీసుకుని, వారికి మౌలిక సదుపాయాలు అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ మేరకు వైఎస్ఆర్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయా జ్యోతి ప్రెస్ నోట్ విడుదల చేశారు.కడప పార్లమెంట్ పరిధిలోని బద్వేల్, మైదుకూరు, ప్రొద్దుటూరు, పులివెందుల, కడప, కమలాపురం, జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గాలలో వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారం, పశువులకు మేత అందుబాటులోకి తేవడం, అలాగే రైతులకు లబ్ధి చేకూర్చే పలు ప్రభుత్వ పథకాల అమలుపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేస్తున్నారు.రైతుల అభివృద్ధి, వ్యవసాయ రంగ ప్రగతికి కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ కోరుతోంది. ముఖ్యంగా: 1.రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (RKVY): వ్యవసాయ రంగాభివృద్ధికి ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలి. 2. పర్ డ్రాప్ మోర్ క్రాప్ (PDMC): హార్టికల్చర్ ఆధారిత సూక్ష్మ సాగునీటి వ్యవస్థను ఆటోమేషన్ ద్వారా అమలు చేయాలి. 3. మట్టి ఆరోగ్య కార్డు పథకం (Soil Health Cards Scheme): రైతులకు మట్టిలో పోషకాలు మెరుగుపరిచే వివరాలను అందించాలి. 4. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (PM-KISAN): రైతులకు ఆర్థిక సహాయం కల్పించే విధంగా పథకాన్ని నిర్వాహించాలి. 5. ప్రధాన మంత్రి కిసాన్ మాన్ధన్ యోజన (PM-KMY): రైతులకు పింఛన్ లబ్ధి అందేలా చర్యలు తీసుకోవాలి. 6. ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన: వ్యవసాయ రంగ అభివృద్ధికి ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి. 7. జాతీయ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ - ఆయిల్సీడ్స్ (NMEO-Oilseeds): నూనె గింజల సాగును ప్రోత్సహించాలి.ఈ పథకాల అమలుతో ఎస్సీ, ఎస్టీ రైతులు, చిన్న రైతులు, పేద రైతుల సంక్షేమం మరింత బలపడుతుందని కాంగ్రెస్ పార్టీ అభిప్రాయపడుతోంది. ప్రభుత్వానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, రైతుల కోసం నిరంతరం పోరాటం చేస్తామని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేస్తోంది.ఎన్.డి. విజయా జ్యోతిడీసీసీ అధ్యక్షురాలు, వైఎస్ఆర్ జిల్లా.

# ఘనంగా యువ నాయకుడి జన్మదిన వేడుకలు

**● రక్తదాన శిబిరాలు, పేదలకు చీరల పంపిణీ అన్నదానాలు నిర్వహించిన అభిమానులు కార్యకర్తలు**



**రైల్వే కోడూరు ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి తనయులు తెదేపా యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని శుక్రవారం ఉదయం ఆయన అభిమానులు, కార్యకర్తలు, ఎన్డీఏ కూటమి నేతలు రక్తదాన శిబిరాలు, పేదలకు చీరల పంపిణీ అన్నదాన కార్యక్రమాలు, దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా రైల్వే కోడూరు నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ పాల్గొన్నారు. వివరాల్లోకి వెళితే రైల్వేకోడూరు పట్టణంలో ఆయన అభిమానులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి, భారీ కేకును కట్ చేసి ఆయనపై అభిమానం చాటుకున్నారు.ఇంద్ర బస్టాండ్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం ఆయన అభిమానులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ముక్కా సాయి వికాస్ రెడ్డి పాల్గొని విచ్చేసిన ప్రతి ఒక్కరికి భోజనాలు వడ్డించారు.ముక్కా వారి పల్లి లోని ఆయన స్వగృహం వద్దకు విచ్చేసిన వేలాదిమంది అభిమానులు కార్యకర్తలు మరియు వేలాదిమంది జన సందోహం మధ్య కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన నాయకులు అభిమానులు కార్యకర్తలు పుష్పగుచ్ఛములు, శాలువాలల తో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రైల్వే కోడూరు అంకమ్మ గుడి వద్ద లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో అనేకమంది అభిమానులు కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ నాపై ఇంతటి అభిమానం ,ప్రేమ, ఆప్యాయత చూపుతున్న నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు, అభిమానులకు, నాయకులకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, అలాగే మీరు మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకి అందుబాటులో ఉంటూ మీ సేవలకు ఎప్పుడు అందుబాటు లో ఉంటానని ఆయన తెలియజేశారు. ఈ జన్మ దినోత్సవంలో ఎన్డీఏ కూటమి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీ.ఐ.టీ.యూ నిరసన



**రాయచోటి ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న దీర్ఘ కాల సమస్యలు పరిష్కంచాలని ఏపీ గ్రామ పంచాయతీ కార్మికుల సంగం( సీఐటీయూ )రాష్ట్ర అధ్యక్షులు డి. వెంకట్రామయ్య పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక సీఐటీయూ కార్యాలయం లో జరిగిన పంచాయతీ కార్మికుల జిల్లా కమిటీ సమావేశం నకు ముఖ్య ఆహ్వానితులుగా డి. వెంకట్రామయ్య మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల కు 3 నెలల నుండి 8 నెలల వరకు వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ యస్ ఐ పి యఫ్ చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారుల మీద చర్యలు తీసుకోవాలన్నారు. హైకోర్ట్ తీర్పు ప్రకారం ఉమ్మడి జిల్లా ల. ప్రాతిపదికన రెగ్యులర్ లిస్ట్ ప్రపోజల్ ల నివేదిక ప్రభుత్వానికి సకాలంలో జిల్లా అధికార యంత్రాంఘము చొరవ చూపాలని కోరారు.గౌరవ అధ్యక్షులు ఎ. రామాంజులు, ప్రధాన కార్యదర్శి యస్. సురేంద్ర బాబు లు మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘము నిదు లను గ్రీన్ అంబాసిడర్ లకు శెట్టిపల్లి వంగిమళ్ళ బ్రాహ్మనపల్లి దేవపట్ల లతో పాటు కొన్ని పంచాయతీ లకు పూర్తిగా చెల్లించలేదన్నారు. నాణ్యమైన పనిముట్లు లీవులు అమలు చేయాలన్నారు. బ్యాంక్ ల ద్వారా వేతనాలు ఇవ్వాలని కోరారు. మేజర్ పంచాయతీ లలో కనీస వేతనం 26 ఇవ్వాలని కోరారు. సమస్యలతో కూడిన వినతిపత్రాలను డి ఆర్ ఓ, డి పి ఓ లకు అందాజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హరి, ఓబులేసు, కాంతమ్మ పార్వతమ్మ, రెడ్డెయ్య,పలువురు కార్మికులు పాల్గొన్నారు

# సమగ్ర నివేదికతో సర్వసభ్య సమావేశంకి రావాలి

**● వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ**

**● నేడు వేములలో సర్వసభ్య సమావేశం**



**వేముల ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** వేముల మండలంలో నేడు జరిగే మండల సర్వసభ్య సమావేశంకు మండల స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రతిఒక్కరూ తప్పకుండా సమగ్ర నివేదికతో సమావేశంకి రావాలి అని వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగాదేవి వెంకట నారాయణ అన్నారు.శుక్రవారం ఉదయం ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మాట్లాడుతూ వేముల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 22వ తారీకు అనగా నేడు శనివారం ఉదయం 10:30 నిమిషములకు,వేముల మండల ప్రజా పరిషత్ కార్యాలయం సభా భవనం నందు జరుగును అని కావున,మండల సాధారణ సర్వసభ్య సమావేశం కు సభ్యులందరూ హాజరుకావాలని మండలం లోని అన్ని శాఖల అధికారులు సమగ్ర నివేదికతో సమావేశం కు రావాలి అని పేర్కొన్నారు. వేముల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం కి జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు మరియు ఎంపీటీసీలు కో ఆప్షన్ సభ్యులు వీలు కలుగజేసుకుని తప్పక హాజరు కావాలన్నారు.ఆయా శాఖల అధికారులు తప్పకుండా సమగ్ర నివేదిక తో సమావేశం కి ,సమయ పాలన పాటించి రావాలన్నారు.ఎంపీపీ చల్లా వెంకట నారాయణ గంగాదేవి ఆద్వర్యం లో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు అని భోజనం అనంతరం సమావేశం ముగుస్తుంది అని అన్నారు.

# 2025 - 26 ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతిలో ప్రవేశ పరీక్ష కొరకు ఆన్ లైన్‌లో దరఖాస్తులు: విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం



**రాయచోటి ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** 2025 - 26 ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి లో ప్రవేశ పరీక్ష కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అన్నమయ్య జిల్లా జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం ప్రకటనలో తెలిపారువిద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుని ఆయా మండలాల లోని ఆదర్శ పాఠశాల లలో ఒక సెట్ దరఖాస్తు ను అందజేయాలని. ప్రవేశ పరీక్ష ఆయా మండలాల లోని ఆదర్శ పాఠశాల ల్లో నే 20.04.2025 వ తేదీన ఉదయం 10.00 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రవేశ పరీక్ష అయిదవ తరగతి స్థాయిలో, తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం లలో ఉంటుందని.పరీక్ష రుసుము 24.02.2025 నుండి 31.03.2025 మధ్య చెల్లించవలసి ఉంటుందని ఆయన తెలిపారుద

# హత్య జరిగిన అధికారులు పట్టించుకోరా: బి.ఎస్.పి,పార్టీ



**బొమ్మనహల్ ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** బొమ్మనహల్ మండలం,రెవిన్యూ కార్యాలయం వద్ద,బి.ఎస్.పి,పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు, ఈ సందర్భంగా ,బి.ఎస్.పి,పార్టీ రాయదుర్గం ఇంచార్జి చిందనురు నాగరాజు మాట్లాడుతూ, బొమ్మనహల్ మండల పరిధిలోని,చంద్రగిరి గ్రామానికి చెందిన కృష్ణమూర్తి శెట్టి,రెండు మాసాల క్రితం హత్యకు గురైనారు, అధికారులు సర్వే సక్రమంగా నిర్వహించకపోవడం కారణంగా హత్య జరిగిందని,హత్య జరిగి రెండు మాసాలు అయినా కూడా, అధికారులు,పట్టించుకోలేదని, కనీసం కృష్ణమూర్తి శెట్టి,కుటుంబానికి న్యాయం కూడ చేయలేదని, ఇందుకు మండల తహాశీల్దారు వారే హత్యకు బాధ్యులని,వారి ఆవేదన వ్యక్తం చేశారు,ఒక మహిళ రెవిన్యూ కార్యాలయం వద్ద కంటతడి పెట్టిన,బోరున విలిపించిన,కూడ కొంచం అయిన,రెవెన్యూ అధికారులకు కనికరించకపోవడం,ఇది సమాజానికి తలవంచేలా ఉందని ఆవేద వ్యక్తం చేశారు,మృతి చెందిన కృష్ణమూర్తి శెట్టి, కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు,బి.ఎస్.పి,పార్టీ అండగా ఉంటామని,బి.ఎస్.పి,పార్టీ రాయదుర్గం ఇంచార్జి చిందనురు నాగరాజు ప్రకటన చేశారు,ఈ సందర్భంగా మండల తహాశీల్దారు, అక్కడికి చేరుకొని,కృష్ణమూర్తి శెట్టి కుటుంబానికి అన్యాయం చేయాలని,మా కోరిక కాదు,ఆ పొలం విషయాలు కోర్టులో కేసు ఉన్నందున,ఏమి చేయలేక పోతున్నాము,అని చెప్పారు, అదేవిధంగా విచారణ నిమిత్తం కృష్ణమూర్తి వారి కుటుంబానికి ఉన్న ఆధారాలు సరి చూసుకొని, న్యాయం జరిగే విధంగా చేస్తామని తెలియజేశారు, బి.ఎస్.పి,పార్టీ నాయకులు, కృష్ణమూర్తి శెట్టి,కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు,



# బిసి హాస్టల్‌లో మరమ్మతులకు శంకుస్థాపన

**తొండూరు ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** మండల పరిధి లోని బీసీ బాయ్స్ హాస్టల్ లో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంజూరైనటువంటి ఫ్లోరింగు, బాత్రూమ్స్ మెయింటెనెన్స్, 2000 లీటర్ల కెపాసితో రెండు వాటర్ ట్యాంకులు, బాత్రూం డోర్స్ కిటికీలు మొదలైనటువంటి ఇతరత్రా పనుల ప్రారంభానికి విచ్చేసిన గౌరవ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చి శంకుస్థాపన చేయడం జరిగింది. మండల సీనియర్ నాయకుడు బివి రమణారెడ్డి, సైదాపురం నరసింహారెడ్డి, మల్లెల శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి, టైలర్ శివారెడ్డి, ఉపేంద్ర నాయుడు, తాళ్లపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గంగి రెడ్డి,మహేశ్వర్ రెడ్డి, రామాపురం మహేశ్వర్ రెడ్డి. హాస్టల్ వార్డెన్ ఫరూక్ ఏ ఈ. కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెన్నూర్‌లో పి 4 సర్వేలో పాల్గొన్న చెన్నూరు ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు



**చెన్నూరు, ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు గుర్తించాలన్న లక్ష్యంతో చేపడుతున్నపి4 సర్వే చెన్నూరు మండలంలో అన్ని గ్రామ సచివాలయ పరిధిలో ఆయా గ్రామాల్లో సచివాలయాల సిబ్బంది నిర్వహిస్తున్నారు. శుక్రవారం చెన్నూరు ఒకటవ గ్రామ సచివాలయం పరిధిలో ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు స్వయంగా సర్వేలో పాల్గొన్నారు. సర్వేలో పేదవారి నుంచి స్వయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుంచి మార్చి2 వరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం నిరుపేదలను గుర్తించే కార్యక్రమం చేపడుతున్నామని ఆయన తెలిపారు. సర్వే కి ప్రజలు పూర్తిగా సహకరించాలని కోరారు. సర్వేలో ఎంపీడీవో తో పాటు సచివాలయంలోని సచివాలయంలోని వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ బస్సు బోల్తా పలువురికి గాయాలు



**పత్తికొండ, ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** తుగ్గలి మండలం జొన్నగిరి వద్ద ప్రైవేట్ బస్సు బోల్తా పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. శుక్రవారం విహార యాత్రకు వెళుతున్న జొన్నగిరి వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఎలాంటి ప్రాణా నష్టం జరగకపోయినా స్వల్ప గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని దగ్గరలోని ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది. సమాచారం తెలుసుకున్న పత్తికొండ రూరల్ సీఐ పులిసేఖర్, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు నమోదు చేసుకోని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ బుగ్గ ఏరు గంగమ్మ తల్లి

**కడప ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** నగరంలోని రవీంద్ర నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ బుగ్గ ఏరు గంగమ్మ తల్లి పునః ప్రతిష్టాపన మహోత్సవానికి శుక్రవారం ముఖ్య అతిథులుగా కడప నగర మేయర్ కె. సురేష్ బాబు, రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి ఎస్. బి. అంజద్ భాష హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీలేఖ రెడ్డి ప్రసాద్, ఐస్ క్రీమ్ రవి, మల్లికార్జున, డివిజన్ ఇన్చార్జులు రామకృష్ణారెడ్డి,షఫీ, వైయస్సార్ సిపి నాయకులు ఎల్లారెడ్డి,రామ్మోహన్ రెడ్డి, దాసరి శివ, ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజలు,తదితరులు, ఉన్నారు.





## విగ్రహ ప్రతిష్ఠాపన పూజలో పాల్గొన్న మాజీ జడ్పీటిసి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):**పటాన్ చెరువు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న పటాన్ చేరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్,పటాన్ చేరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, అమీన్పూర్ బి ఆర్ ఎస్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యంగా లారీని నడిపి ఒకరి మరణానికి కారణమైన నిందితుడికి 18 నెలల జైలు శిక్ష, 5500 రూపాయల జరిమాన



**జగిత్యాల,ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయపట్నం గ్రామానికి చెందిన గటికె కృష్ణమూర్తి అనే వ్యక్తి తేదీ 02-05-2018 రోజున పని నిమిత్తం రాయపట్నం నుండి ధర్మపురికి వెళ్లి తిరుగు ప్రయాణంలో రాత్రి 8 గంటలకు ద్విచక్ర వాహనం పై వస్తున్న క్రమంలో రామయ్య పల్లె బస్ స్టేజ్ వద్ద వెనుక నుండి AP 16 AY 0689 గల లారీ అతివేగంగా వచ్చి వెనుక నుండి కృష్ణమూర్తి ద్విచక్ర వాహన ఢీకొట్టగా కృష్ణమూర్తి తీవ్ర గాయాలయి అయి అక్కడికక్కడే మరణించడం జరిగింది. ఈ యొక్క ప్రమాదం సంభవించినదని తెలిసినా కూడా లారీ డ్రైవర్ జగిరి మల్లేశ్,26 సంవత్సరాలు అనే వ్యక్తి అక్కడ ఆగకుండా వెళ్ళగా దీన్ని గమనించిన స్థానికులు లారీని వెంబడించి రాయపట్నం దగ్గర అపి పోలీసులకు సమాచారం అందించడం జరిగింది. ఇట్టి విషయం గురించి గటికె కృష్ణమూర్తి భార్య అనురాధ ధర్మపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా నిందితుడి పై కేసు నమోదు చేసి విచారణ జరిపి ఛార్జ్ షీటు దాఖలు చేశారు. సాక్షులను విచారించిన జడ్జి శ్యామ్ ప్రసాద్, జె ఎం ఎఫ్ ఎస్ ధర్మపురి నిందితుడైన మల్లేష్ కు 18 నెలల జైలు శిక్ష, 5500/- రూ.ల జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు. పై కేస్‌లో నిందితునికి శిక్ష పడటం లో కృషి చేసిన అడిషనల్ పీపీ రాజేష్, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, కోర్ట్ కానిస్టేబుల్ రామును జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## ధన్వంతరి ఆలయంలో ఘనంగా కుంకుమార్చనలు

**జగిత్యాల,ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** శుక్రవారం రోజు శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం నందు వెలసి యున్న మాతా ధన లక్ష్మిదేవి సేవలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి వారి అధ్వర్యంలో ఈ రోజు కుంకుమార్చన మరియు లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. ఈ విధంగా ప్రతి శుక్రవారం రోజు సూర్య ధన్వంతరి దేవాలయములో కుంకుమ పూజలు జరుగు చుండును. దీనికి ఎలాంటి రుసుము లేదు, కావలసిన పూజ సామాగ్రి దేవస్థానం వారు సమకూర్చ గలరనీ మరియు రవాణా సౌకర్యం కలదనీ అధిక సంఖ్యలో భక్తులు మహిళా మణులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయ గలరనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమము లో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ %ఝ% చైర్మన్. డాక్టర్. వడ్లగట్ట రాజన్న అధ్యక్షులు. పాల్తెపు శంకర్ ప్రధాన కార్యదర్శి. వడ్లగట్ట శంకర్, ఆలయ పర్యవేక్షకులు. గట్టు రాజేందర్. ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, ఆలయ అర్చకులు చిలుకముక్కు నాగరాజు మరియు మహిళా సమితి సభ్యులు వడ్లగట్ట స్వాతి, వొడ్నాల లత, భారతాల గీత, లక్ష్మి, అర్చన, సుజాత, సంధ్యారాణి , అన్నపూర్ణ,జయశ్రీ గట్టు భారతి, రమాదేవి, పుష్పలత, రజిత అరుణ సాహిత్య అనిత పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం



**ఇల్లంటకుంట, 21(తెలుగు వెలుగు):** ఇల్లంతకుంట మండలంలో కందికట్కూర్ గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బిగుళ్ల విజయ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా అభ్యర్థించడం జరిగింది. వీటితోపాటు మండలంలోని పట్టబద్రులను ప్రత్యక్షంగా కలుసుకుని నరేందర్ రెడ్డి ని గెలిపించుటకు అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి యాస తిరుపతి మాట్లాడుతూ పట్టభద్రుల నుండి సానుకూల స్పందన లభించినట్టుగా తెలిపారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి సమాజాభివృద్ధికి బాసటగా నిలబడటం కోసం నిరుద్యోగులకు ఉద్యోగ భరోసా కల్పించడానికి అన్ని వర్గాల నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించడమే ప్రధాన ఎజెండగా రాజకీయాలకు రావడం జరిగింది అన్నారు.నిస్వార్థంగా నిబద్ధతతో ఒక పటిష్టమైన ప్రణాళికతో ఉన్నతమైన నాణ్యమైన విద్య అందిస్తూ ఎంతో మందిని తన విద్యా సంస్థల్లో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు.రాజకీయాల్లో నూతన ఉరవడి సృష్టించడానికి అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ఉద్యోగ అవకాశాల కేంద్రంగా తీర్చిదిద్దడం కోసం నడుం బిగించారు. ప్రతి సంవత్సరము జాబు క్యాలెండర్ అమలు చేయుటకు కృషి చేస్తా అని చెప్పడం జరిగింది గ్రంథాలయాల పునరుద్ధరణ కోసం అలాగే విశ్వవిద్యాలయాలను అభివృద్ధి చేయడము కోసం ముందుకు రావడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్యం అమర్ గౌడ్. మాజీ ఎంపీటీసీ. దొమ్మాటి కిషోర్ గౌడ్. మాజీ ఉపసర్పంచ్ ఉమా రెడ్డి శ్రీనివాస్. బిగుళ్ల తిరుపతి. నక్క మహేష్. తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

- **కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి**





**గంగాధర, ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోఎమ్మెల్యే మేడిపల్లి సత్యంగంగాధర మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతుగా ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంరానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.గత 30 ఏళ్లుగా విద్యరంగంలో సేవలు చేస్తున్న నరేందర్ రెడ్డి కి పట్టభద్రులు, నిరుద్యోగుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉందన్నారు.ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టపద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత శ్రీనివాస్ రెడ్డి , కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, మంత్రి మహేందర్, పడితపల్లి కిషన్,కొల ప్రభాకర్, చందు,చిప్ప చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## కుంభమేళ భక్తుల సేవలో 16వేల మంది రాష్ట్రీయ సంఘ్ సేవకులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** ప్రయాగరాజ్ కుంభమేళాకు కోట్లాదిగా భక్తులు తరలివస్తున్న దృష్ట్యా అక్కడ వాహనాల రాకపోకలు సజావుగా జరగడం కోసం, భక్తులకు నిత్యావసర సేవలు సమకూర్చడానికని 16,000 మంది స్వయంసేవకులను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ - ఆర్ఎస్ఎస్ రంగంలోకి దించింది. ఈ స్వయం సేవకులు పోలీసులతో సమన్వయం చేసుకొని కీలకమైన ప్రాంతాల్లో వాహనాలను, పాదచారులను నియంత్రించడానికి తోడు భక్తులకు సాయపడు తున్నారు. దీనికి సంబంధించిన సన్నాహకాలు కొద్ది వారాల క్రితమే మొదలయ్యాయి. ఇందులో భాగంగా స్వయంసేవకులు వాహనాల రాకపోకల నియంత్రణకు సంబంధించి ప్రత్యేక శిక్షణ పొందారు. ఇదే కాకుండా పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణ, ఇతర నిత్యవసర సేవలు అందించడంలో ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు నిమగ్నమై ఉన్నారు.**యాత్రీకులకు బస ఏర్పాట్లు..** కుంభమేళా అధికార యంత్రాంగం ఆర్ఎస్ఎస్, అలహాబాద్ విశ్వవిద్యాలయం సమన్వయంతో ప్రయాగరాజ్‌లో చిక్కుకుపోయిన యాత్రీకులు బస చేయడానికని విశ్వవిద్యాలయం ప్రాంగణంలో తాత్కాలిక శిబిరాలను ఏర్పాటు చేసింది. బస కావాల్సిన యాత్రీకులు విశ్వవిద్యాలయం ఒకటవ నంబరు గేట్ వద్దకు చేరుకొని, అక్కడే ఉన్న స్వయంసేవకుల సాయం తీసుకోవచ్చు.**ఆహార పొట్లాల పంపిణీ...** స్వయంసేవకులు పలు చోట్ల ఆహార పంపిణీ కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. ఓ వైపు సెక్టార్ 9లో కైలాష్ ద్వార్, సెక్టార్ 7లో సూర్య ద్వార్ వద్ద వాహనాల రాకపోకలను నియంత్రిస్తూనే మరోవైపు బేలా కచ్చర్, ఫఫముడా, శ్యామా ప్రసాద్ ముఖర్జీ నగర్‌లో యాత్రీకులకు ఆహార పంపిణీ చేస్తున్నారు. దారాగంజ్‌లోని రజ్జూ భయ్యా నగర్, సుబేదార్ గంజ్‌లో అవసరమైనవారికి ఆహార పొట్లాలు, టీ, బిస్కెట్లు అందిస్తున్నారు. ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు కేవలం ప్రయాగరాజ్‌లో మాత్రమే కాకుండా సమీప జిల్లాలైన ప్రతాప్‌గఢ్, సుల్తాన్‌పూర్, వారణాసి, మీర్జాపూర్‌లో యాత్రీకులకు సహాయ సహకారాలను అందిస్తున్నారు. ఇలా అధికార యంత్రాంగం, పోలీసులు, ఆర్ఎస్ఎస్ స్వయంసేవకుల సమష్టి కార్యాచరణతో కుంభమేళాకు వస్తున్న కోట్లాది భక్తులు ఓ భద్రమైన యాత్రానుభవాన్ని మూటగట్టుకొని స్వస్థలాలకు క్షేమంగా తిరుగుముఖం పడతారనడంలో ఎలాంటి సందేహం లేదు.

## కాళ్లు మొక్కుతా భూ పరిహారం ఇప్పించండి అంటూ తహసీల్దార్ కాళ్లపై పడి ప్రాధేయపడ్డ రైతు



**కరీంనగర్ జిల్లా,ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** కరీంనగర్ - శంకరపట్నం మండలం తాడికల్ శివారులో పూర్తిస్థాయి భూ పరిహారం అందలేదంటూ NH-563 నిర్మాణ పనులకు అడ్డుపడి ఆందోళనకు దిగిన రైతు ఇప్పులపల్లి గ్రామ రైతు వెంగళ శ్రీనివాస్‌కు చెందిన సర్వే నంబర్ 166లో రహదారి నిర్మాణం కింద 23 గుంటల భూమి కోల్పోయాడు. పరిహారం కింద గుంటకు రూ.36 వేల చొప్పున రైతు బ్యాంకు ఖాతాలో జమ చేశారు.. అయితే అదే సర్వే నంబర్లోని ఆరుగురు రైతులకు గుంటకు రూ.56 వేలతో పరిహారం అందించారుదీంతో న్యాయం చేయాలని పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికీ చెల్లించకపోవడంతో పలుమార్లు రోడ్డు పనులను రైతు అడ్డుకున్నాడుగురువారం సైతం నిర్మాణ పనులు అడ్డుకొని ఆందోళనకు దిగడంతో తహసీల్దార్ భాస్కర్ స్థానిక పోలీసుల సాయంతో అక్కడికి చేరుకున్నాడు. దీంతో తహసీల్దార్ కాళ్లపై పడి మిగతా పరిహారం ఇప్పించాలని వేడుకున్నాడువెంటనే పోలీసు సిబ్బంది శ్రీనివాస్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కారంకై బిజెపిని బలపరచండి

- **బిజెపి టీచర్ ఎమ్మెల్సీ మండల కోఆర్డినేటర్ తూముల మోహన్ రావు**






**కరీంనగర్ జిల్లా,ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపు కోసం జమ్మికుంట మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న టీచర్ మరియు గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ కోసం మండల కోఆర్డినేటర్ తూముల మోహన్ రావు సహ కోఆర్డినేటర్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ప్రతి గ్రాడ్యుయేషన్ కస్తూ , విద్యారంగ సమస్యలు బాగుపడాలంటే,గ్రాడ్యుకేషన్ పూర్తిచేసిన విద్యార్థులకు ఉపాధి జరగాలంటే బిజెపి అభ్యర్థులైనటువంటి మల్కా కొమురయ్యకి, చిన్ని మై అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఓట్లను కలిశారు. ఈ కార్యక్రమంలో తూముల మోహన్ రావు, ఆకుల రాజేందర్, కేతిపల్లి మాధవరెడ్డి,బుర్ర శివయ్య, అయితే లక్ష్మీకాంతం,దాసరి రవీందర్, కొక్కుల కేదారేశ్వర్, కొండ్ల నగేష్,ఎనుముల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే పట్టభద్రులకు న్యాయం విలేకరుల సమావేశంలో కార్తీక్




**గంగాధర, ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని నిరుద్యోగులను పట్టభద్రులను మోసం చేస్తున్న బిజెపి పార్టీ బిజెపికి అభ్యర్థికి ఓటు వేస్తే బూడిదలో పోసిన పన్నీరే.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికి పట్టభద్రుల సమస్యలపై అవగాహన ఉంది. ఊట్కూరి నరేందర్ రెడ్డి విజయం సాధించే వరకు యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ ఎన్నికల చొప్పదండి నియోజకవర్గ ఇన్చార్జ్ అలవాల కార్తీక్ గంగాధర మండలం మధురానగర్ లోని ప్రజా కార్యాలయంలో విలేకరుల సమావేశం కార్తీక్ కాంగ్రెస్ పార్టీతోనే పరిష్కారం అవుతాయి.నిరుద్యోగులను పట్టభద్రులను మోసం చేస్తున్న బిజెపి పార్టీకి ఓటు వేస్తే బూడిదలో పోసిన మీరే అవుతుంది.గత 15 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ పట్టపద్లను ఏ విధంగా మోసం చేస్తుందో ప్రజలందరికీ తెలుసు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చి కష్టాలను ఎదుర్కొని, విద్యాసంస్థలను స్థాపించి వేలాదిమంది విద్యార్థులకు ఉన్నత విద్యను అందించిన వ్యక్తి వూట్కూరు నరేందర్ రెడ్డి.వూట్కూరి నరేందర్ రెడ్డి కి పట్టభద్రుడు నిరుద్యోగుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉంది.పట్టభద్రుడు ఊట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి.నరేందర్ రెడ్డి గెలుపు కోసం యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి.ఇంటింటికి వెళ్లి పట్టభద్రులను కలుసుకొని నరేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్, చొప్పదండి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వొడ్నాల యగ్నేష్,, గోల్కొండ రాజు, ఆముదాల రోహిత్ రెడ్డి, అనుపురం పరశురాం, నేరెల్ల సతీష్ రెడ్డి, నల్లల అఖిల్, రోండ్ల అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తనకంటే 20 ఏళ్ల తక్కువ వయస్సున్న మహిళతో అక్రమ సంబంధం..

- **జాయింట్ కమిషనర్ జాయింట్లు ఊడగొట్టిన బంధువులు**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 21(తెలుగు వెలుగు):** జీహెచ్ ఎంసీ జాయింట్ కమిషనర్ జానకిరామ్ ను చితక్కొట్టారు. కట్టుకున్న భార్యతో పాటు ఆమె కుటుంబ సభ్యులంతా కలిసి చావబాదారు. తన వయస్సు కంటే 20 ఏళ్లు తక్కువ వయస్సున్న యువతితో రహస్యంగా ఉన్న సమయంలో జానకిరామ్ భార్య రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. జానకిరామ్ ను పట్టుకుని రౌండప్ చేశారు. కుక్కను కొట్టినట్లు కొట్టారు. గత కొద్ది రోజులుగా హైదరాబాద్ వారాసిగూడలో.. అక్రమ సంబంధం పెట్టుకున్న అమ్మాయితో జానకిరామ్ ఉంటున్నారు. ఈ క్రమంలో తన భర్త కొన్ని రోజులుగా ఇంటికి రాకపోవడంతో.. ఎక్కడికి వెళ్తున్నారంటూ నిఘా పెట్టింది. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. అయితే జానకిరామ్ ఎక్కడ పనిచేసినా.. అక్కడ ఆఫీసులో ఉన్న అమ్మాయిలతో అక్రమ సంబంధాలు పెట్టుకుంటాడని భార్య కళ్యాణి ఆరోపిస్తోంది. ఇటు ఘటన స్థలానికి చేరుకొన్న వారాసిగూడ పోలీసులు జానకిరామ్ తో సహా యువతిని అదుపులోకి తీసుకున్నారు.

# నేతల విద్యుత్ పాపాలు !

మసిపూసి మారేడుకాయ చందంగా ఇప్పుడు విద్యుత్ వ్యవస్థ తయారయ్యింది. పట్టణం, గ్రామాల్లో విద్యుత్ కోతలతో రైతులు, సామాన్య ప్రజానీకం నిత్యం కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉంది. అప్పుడే సమస్యలు తీరుతాయి. గత కెసిఆర్ ప్రభుత్వం నిరంతర విద్యుత్ పేరుతో ఊదరొగట్టింది. అప్పులు చేసి విద్యుత రంగాన్ని కుప్పచేసిన వారు ఇప్పుడు మొసలు కన్నీరు కారుస్తు న్నారు నిజానికి విద్యుత్ బిల్లులు,విద్యుత్ కోతలు ముందునుంచీ తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో వివిధ విద్యుత్ సమస్యలు వేధిస్తున్నాయి. గతంలో ప్రభుత్వాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోలేదు.లోపాలు బయటకు రాకుండా... లోపాల వార్తలను ప్రచురించ కుండా కట్టడి చేయించింది. ఇప్పుడేమో గతంలో అధికారంలో ఉన్న పార్టీ గగ్గోలు పెడుతున్నది. విద్యుత్ అందక ఆందోళనలు చేసిన రైతులు అప్పుడూ ఉన్నారు.. ఇప్పుడు కూడా ఉన్నారు. ఇప్పుడు అవే వార్తలను బలంగా ప్రచారం చేస్తున్న తీరు గత పాలకుల దుర్నీతిని తెలియ చేస్తోంది. తెలంగాణలో బెటర్‌మెంట్ ఛార్జీలతో షాక్‌లు ఇచ్చారు. విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచేశారు. ఇక ఎపిలో వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించడంతో పాటు..విద్యుత్ కోతలు ఆందోళనకు గురి చేస్తున్నాయి.. ఛార్జీల పెంపు ఇప్పటికే తడిసి మోపెడు చేశారు. తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పినా నష్టాలను తట్టుకోలేని విధంగా తయారు చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు ఆందోళన కలిగించేలా ఉన్నాయి. వినియోగదారులకు దిమ్మతిరిగేల బిల్లులు వస్తున్నాయి. ఒక్కసారిగా వేల రూపాయల విద్యుత్ బిల్లులు చూసి వినియోగదారులు షాక్‌కు గురవుతున్నారు. కోలుకోలేని విధంగా విద్యుత్ చార్జీలు అప్పుడే పెంచేసారు.. విద్యుత్ వినియోగంలో పెరిగిన లోడ్‌కు సంబంధించి డెవలప్‌మెంట్ చార్జీల రూపంలో సెక్యూరిటీ డిపాజిట్‌లు వసూలు చేయడం వంటివన్నీ చేసేశారు. దీనిని కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సవరించాల్సి ఉంది. కిలోవాట్ లోడ్ జీఎస్‌టీతో కలుపుకుని సుమారు రూ.1500 డెవలప్‌మెంట్ చార్జీలు వడ్డించినట్లు నాటి విద్యుత్‌శాఖ అధికారులు చెప్పారు. బాయిలకాడ మీటర్లు పెట్టమని చెబుతూ వచ్చిన కెసిఆర్..ఇలా గృహ వినియోగ దారులపై ఎడాపెడా ఛార్జీలు వేసి ముక్కు పిండి వసూలు చేయించారు. ఘనత వహించిన పాలకుల కాలంలో వందల్లో వచ్చే బిల్లులు వేల రూపాయల్లో వచ్చాయి. వివిధ ఛార్జీల పేరుతో అదనపు బాదుడు సామాన్య, మధ్య తరగతి ప్రజలను షాక్‌కు గురిచేసాయి. వీటిని సవరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఎపిలో కూడా జగన్ హయాంలో విద్యుత్ చార్జీల భారం మోపారు. వాటిని కూడా అధికారంలోకి వచ్చిన టిడిపి



సవరించడం లేదు. ఇళ్లలో ప్రతినెల రూ.200 నుంచి రూ.500లోపు విద్యుత్ బిల్లులు వస్తుండేవి. డెవలప్‌మెంట్ చార్జీలు ఒక్కసారి మాత్రమే వస్తాయని అవి తప్పనిసరిగా కట్టాల్సి ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ భారం ఇప్పటికీ పడుతూనే ఉంది. ఇక ఎపిలో పరిస్థితి మరోలా ఉంది. పల్లెల్లో ఎప్పుడంటే అప్పుడు విద్యుత్ కట్ అవుతోంది. 9గంటల వ్యవసాయ విద్యుత్ అమలు కావడం లేదని రైతులు వాపోతున్నారు. విద్యుత్ కోసం రాత్రిళ్లు రైతులు పొలాల వద్ద పడిగాపులు పడుతున్నారు. లోడ్ పెరగడమే కారణం అంటున్న అధికారులు జిల్లాల్లో అనధికార విద్యుత్ కోతలు అమలు చేస్తున్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో ... ఎప్పుడు పోతుందో తెలియక ప్రజలు అల్లాడుతున్నారు. ముఖ్యంగా సమాచారం ఇచ్చేవారు లేకపోవడం తో విద్యుత్ మోటార్ల వద్ద రైతులకు కాలం గడుపుతున్నారు. వేసవి ప్రారంభం కాకుండానే ఇలా ఉంటే మున్ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల కాలం కావడంతో పట్టించుకునే వారు కరువయ్యారు. చిన్న పరిశ్రమలకూ విద్యుత్ కష్టాలు తప్పడం లేదు. పూర్తిస్థాయిలో వరిసాగుకు నీరు అందటం లేదు. రాత్రిపూట ఫీడర్లు, సబ్‌స్టేషన్ల వారీగా కరెంటు ఇవ్వడంతో రైతులు వంతుల వారీగా రాత్రిపూటే పొలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఇకపోతే గ్రామీణ ప్రాంతాల్లో అనధికార విద్యుత్ కోతలను అమలు చేశారు. ముఖ్యంగా విద్యుత్ వినియోగం అనూహ్యంగా పెరిగిన సందర్భాల్లో గృహ విద్యుత్ వినియోగదారులకు సాయంత్రం,



రాత్రి సమయాల్లో గంటనుంచి రెండుగంటల పాటు అనధికార కోతలు విధిస్తున్నారు. విద్యుత్ లోడ్ పెరిగిన సమయంలో అందుకు అనుగుణంగా డివిజన్ల వారీగా కోతలు విధిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ కోతలు మరింత పెరిగే అవకాశముందని అధికార వర్గాల సమాచారం. వ్యవసాయ సర్వీసులకూ గంటనుంచి రెండు గంటలపాటు అనధికార కోతలు అమలు చేస్తున్నారు. వ్యవసాయ అవసరాలకు పగటిపూట 9 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్న ప్రభుత్వ ప్రకటనలు క్షేత్రస్థాయిలో అమలు కావటం లేదు. పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండటం లేదని చెబుతున్నప్పటికీ చిన్నతరహా పరిశ్రమలకు కోతల బెడద తప్పటం లేదు. దీనితో రైతులకు తీవ్ర ఇక్కట్లు తప్పడం లేదు. రబీలో మొక్కజొన్న, జొన్న పంటలూ అధికంగా సాగు చేస్తున్నారు. ఈ పరిస్థితిలో 5గంటలకే కుదిస్తే ఎలాగని రైతులు మండిపడుతున్నారు. గ్రామీణ ప్రాంతంలో 5 గంటల నుంచి 8 గంటలపాటు విద్యుత్ కోత విధిస్తున్నారు. దీంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. వ్యవసాయపంపు సెట్లకు ఉదయం 9గంటల విద్యుత్ సరఫరా చేయాల్సివుంది. అది సక్రమంగా అమలు కాకపోవడంతో మొక్కజొన్న, తెల్లజొన్న, అపరాల సాగుకు వ్యయ ప్రయాసలకోర్చి నీరు పెట్టుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. పట్టణ ప్రాతాల్లో రోజుమార్చి రోజు ఏదో ఒక ప్రాంతంలో విద్యుత్ లైన్ల మరమ్మతులు చేస్తున్నారు. దీనితో ఐదు గంటలపాటు సరఫరా నిలిపివేస్తున్నారు. వేసవి ప్రారంభం ముందే కోతలు మొదలయ్యాయని ముందు ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## శ్రీకాళహస్తిలో శివరాత్రి ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి21):** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొలువుదీరిన వాయులింగేశ్వరుడు మహా శివరాత్రి ఉత్సవాలు త్వరలో ప్రారంభంకానున్నాయి. ఇందుకు అనుగుణంగా ఆలయ అధికారులు జోరుగా ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీకాళహస్తిలో శివరాత్రి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని చలువపందిళ్లు, మంచినీటి సరఫరాకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీనికితోడు స్వామి దర్శనానికి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు. ఇదిలావుంటే భక్తుల పాలిట భూకైలాసంగా విరాజిల్లే శ్రీకాళహస్తీశ్వరాలయంలో బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయం లోపల, ఆవరణలో కళాకారులు తీర్చిదిద్దిన రంగవల్లులు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ప్రధాన ఆలయం, గోపురాలకు చేసిన విద్యుద్దీపాలంకరణలు ఆకట్టుకుంటున్నాయి. జ్ఞానప్రసూనాంబిక అతిథిగృహ సమీపంలోని దుకాణ సముదాయ గోడకు వేసిన చిత్రాలు అబ్బురమనిపిస్తున్నాయి. విభిన్నరకాల నృత్య భంగిమ లున్న ఈ చిత్రాలు అందరినీ కట్టిపడేస్తున్నాయి. ఇక్కడే శ్రీకాళ హస్తి క్షేత్ర విశిష్టతను ప్రతిబింబించే చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఆలయంలోని పలు ప్రదేశాలను కూలీలు నీటితో శుభ్రం చేస్తున్నారు. రాతిస్తంభాలపై పడిన ధూళిని ప్రత్యేక యంత్రాలతో తొలగిస్తున్నారు. ఉత్సవాలకు వివిధప్రాంతాల నుంచి తరలి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా ఆలయ ప్రాంగణంలో అధికారులు చలువ పందిళ్లు ఏర్పాటు చేయనున్నారు.



# కుంభమేళా జలాలు శుద్ధియేనా?



ప్రయాగ్‌రాజ్‌లోని గంగా, యమునా, సరస్వతీ త్రివేణి సంగమం వద్ద కోలీఫామ్ బ్యాక్టీరియా అత్యధిక స్థాయిలో వ్యాపించడంతో ఈ నీళ్లు స్నానానికి కానీ, ఆచమనానికి కానీ పనికి రావని నివేదిక వెలువడడం ఇప్పుడు వివిధ వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది. ఈ నివేదికను కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి జాతీయ హరిత ట్రిబ్యునల్‌కు సమర్పించింది. నీటి నాణ్యతపై ఈ నివేదిక విశ్లేషిస్తూ ఒక 100 మిల్లీలీటర్ల నీటిలో 2500 వరకు కోలీఫామ్ బ్యాక్టీరియాలు ఉన్నా ఆ నీరు స్నానానికి యోగ్యమేనని, అంతకు మించి బ్యాక్టీరియా స్థాయిలుంటే వ్యాధులు వస్తాయని నివేదిక పేర్కొంది. గంగానదిలో ఎక్కడ ఏ పాయింట్లలో కోలీఫామ్ బ్యాక్టీరియాలు అధిక స్థాయిలో ఉన్నాయో వివరించింది.మొత్తం మీద గంగానదీ జలాల్లో కొన్ని చోట్ల 100 మిల్లీలీటర్ల నీటిలో 7900 నుంచి 11000 వరకు కోలీఫామ్ బ్యాక్టీరియాలు ఉన్నట్టు పరిశోధనలో బయల్పడడం ఆందోళన కలిగించే విషయం. ఈ శాస్త్రీయ పరిశోధన నివేదిక ఆధారంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తక్షణ నివారణ చర్యలు తీసుకోడానికి బదులు, ఈ నివేదికనే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అపహాస్యం చేయడం విడ్డూరం. యుపీ కాలుష్య నియంత్రణ మండలి, సిపిసిబి అక్కడి జలాల స్వచ్ఛతను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని ఆయన సమర్థించుకున్నారు. లీటరు నీటిలో మూడు మిల్లీగ్రాముల కంటే తక్కువ బయోలాజికల్ ఆక్సిజన్ డిమాండ్ (బిఒడి) ఉంటే అది స్నానానికి యోగ్యమని ప్రమాణాలు చెబుతున్నాయి. సంగమ స్థలంలో అది 3.94 నుంచి 5.29 వరకు వేర్వేరు స్థాయిలో బిఒడి ఉన్నట్టు సిపిసిబి వెల్లడించింది.జనవరి 12, 13 తేదీల్లో బయోలాజికల్ ఆక్సిజన్ డిమాండ్ (బిఒడి) ఎక్కువగా ఉన్నప్పటికీ, తర్వాత మంచి నీటిని పైనుంచి విడుదల చేయడం వల్ల తగ్గిందని సిపిసిబి పేర్కొంది. అయితే ఫిబ్రవరి 4న నమోదు చేసినప్పుడు కోలీఫామ్ బ్యాక్టీరియా వ్యాప్తి ఎక్కువగా ఉందని వెలువడిన నివేదిక సంగతి ఏమైనట్టు? భక్తుల విశ్వాసం దెబ్బతినకుండా ఉండేందుకు శాస్త్రీయ పరిశోధన కన్నా సనాతన ధర్మానికే యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రాధాన్యం ఇవ్వడం అజ్ఞానాంధకారమే తప్ప ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి భద్రత కల్పించబోదు. మనుషుల, జంతువుల మలం నుంచి పుట్టుకొచ్చే బ్యాక్టీరియా, వైరస్, తదితర హానికరమైన క్రిములు వల్ల కలరా, టైఫాయిడ్ వంటి భయంకర వ్యాధులు వ్యాపిస్తాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తున్నప్పుడు, దానిని విస్మరించి సంగంవద్ద నీళ్ల స్నానానికి, ఆచమనం చేయడానికి అనుకూలంగా ఉన్నాయని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అడ్డగోలుగా వాదిస్తున్నారు.పైగా సనాతన ధర్మం, గంగామాత, భారత్ గురించి తప్పుడు ప్రచారం చేస్తే ఇప్పటివరకు కుంభమేళాలో స్నానమాచరించిన 56 కోట్ల మంది భక్తుల విశ్వాసంతో ఆడుకున్నట్టే అని శాపనార్థాలు పెట్టడం ఫక్తు ఛాందసవాదమే.ఈ ఛాందసవాదం ముందు శాస్త్రీయ పరిశోధన పరిహాస్యాస్పదమవుతోంది. 2020 నాటికి గంగానదిని శుద్ధి చేస్తామని గత ప్రభుత్వాలు ప్రగల్భాలు పలికినా కనీసం నాలుగోవంతు కూడా ప్రక్షాళన కాలేదన్నది వాస్తవం. 2012 వరకు గంగానది ప్రక్షాళన పేరుతో రూ. 11,000 కోట్లు ఖర్చుయినట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. గంగ, యమున, తదితర నదుల శుద్ధికి రూ. 17 వేల కోట్లు ఖర్చయినా, అనుకున్న లక్షం నెరవేరలేదని ప్రభుత్వమే 2020 కి ముందు పార్లమెంట్‌లో అంగీకరించడం గమనించదగ్గ విషయం.గంగానదిలో ప్రమాదకం మైన న్యూఢిల్లీ మెటల్లో బీటా లాక్టమేజ్ (ఎన్‌డిఎం1) అనే బ్యాక్టీరియా జన్యువు పొంచి ఉన్నట్టు గతంలోనే పరిశోధనలో వెల్లడైంది. తక్కువ కాలంలోనే గర్భాశయంలోకి ప్రవేశించే ఈ బ్యాక్టీరియా వల్ల 2009లో చాలా మంది శిశువులు ఆస్పత్రిలో మృతి చెందారని ఉత్తరప్రదేశ్‌లోని బిజునోర్‌కు చెందిన పిల్లల డాక్టర్ విపిన్ వశిష్ట ప్రస్తావించడం ఇప్పుడు గుర్తుకు తెచ్చుకోకతప్పదు. ఈ బ్యాక్టీరియా ఔషధాలను ప్రతిఘటించే మొండి బ్యాక్టీరియా అని భారత్, బ్రిటన్ శాస్త్రవేత్తలు ధ్రువీకరించారు. ఇంతకీ ఈ బ్యాక్టీరియాకు పుట్టిల్లు యమునా నది కావడం విశేషం. ఇది మలంలోని కోలీఫారమ్ బ్యాక్టీరియాతో కూడా కలుస్తుందని పరిశోధనలు వెలువడ్డాయి. హరిద్వార్ వద్ద ఎగువ గంగా నదీలో కూడా బ్యాక్టీరియా వ్యాప్తి ఎక్కువగా ఉంటోందని ఆ నీటి నమూనాలు రుజువు చేస్తున్నాయి.దేశంలో ఎన్ని నదులు కలుషితమవుతున్నాయి అని ప్రశ్నించుకుంటే కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) 603 నదులను సమీక్షించగా, ఆర్గానిక్ బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (బిఒడి) ఆధారంగా 279 నదుల మీద 311 కాలుష్య స్థాయిలు కనిపిస్తున్నాయని వెల్లడైంది. ఒకే నదిలో కొన్ని చోట్ల శుద్ధి జరిగినా, మరికొన్ని చోట్ల జరగడం లేదు. అలాంటప్పుడు కుంభమేళాలో కొన్ని కోట్ల మంది స్నానాలు చేసేటప్పుడు వెలువడే మలిన పదార్థాలను ప్రక్షాళన చేయడానికి తగిన ప్లాంట్లు ఉన్నాయా? దీనిపై పారదర్శకంగా తరచుగా దర్యాప్తు చేయడం సాధ్యమవుతుందా? మహారాష్ట్రలోని పుణె, పరిసర ప్రాంతాల్లో ఇటీవల గులియన్ బారీ సిండ్రోమ్ అనే వ్యాధి కలకలం రేపుతోంది.నీటిలోని ఈ కోలీ బ్యాక్టీరియాయే దీనికి కారణమని తేలింది. ఈ నేపథ్యంలో మహాకుంభమేళా సందర్భంగా త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించడానికి వస్తున్న కొన్ని కోట్ల మంది వల్ల బ్యాక్టీరియా వ్యాప్తి చెందకుండా నివారించడం యుపి ప్రభుత్వానికి ఒక సవాలే? ఎలాంటి ప్రక్షాళన కాని వ్యర్థ జలాలు పరిశ్రమలనుంచి, సాగుభూములనుంచి వెలువడి నదుల్లో కలుస్తుండటం ఇప్పటికీ జరుగుతోంది. మున్సిపాలిటీల ఘనవ్యర్థాలు 25% వరకు శుద్ధికావడం లేదని నివేదికలు చెబుతున్నాయి.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం, 22 ఫిబ్రవరి 2025



# గుజరాత్, కేరళ సెమీఫైనల్‌లో వివాదాస్పద అవుట్



కేరళ క్రికెట్ జట్టు 2024-25 రంజీ ట్రోఫీ ఫైనల్లోకి ప్రవేశించడం ద్వారా కొత్త చరిత్ర సృష్టించింది. కేరళ రంజీ ఫైనల్‌లోకి ప్రవేశించడం చరిత్రలో ఇదే తొలిసారి. ఫిబ్రవరి 26 నుంచి ప్రారంభమయ్యే ఫైనల్ మ్యాచ్‌లో విదర్భతో తలపడనుంది ఆ జట్టు. సెమీ-ఫైనల్స్‌లో కేరళ గుజరాత్‌తో హెూరాహెూరీగా తలపడి డ్రా చేసుకుంది. కానీ మొదటి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం ఉన్నందున కేరళను ఫైనల్‌కు పంపించారు. గుజరాత్ చివరి వికెట్ విషయంలో భారీ వివాదం చెలరేగింది. దీంతో ఈ మ్యాచ్ హాట్ టాపిక్ అయింది. సెమీఫైనల్ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన కేరళ 457 పరుగులు చేసింది. కేరళ తరఫున మహ్మద్ అజారుద్దీన్ 177 పరుగులతో అజేయంగా నిలిచాడు. 458 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ 9 వికెట్ల నష్టానికి 455 పరుగులు చేసింది. అప్పుడు మూడు పరుగులు చేస్తే గుజరాత్ గెలుస్తుంది ఒక వికెట్ తీస్తే కేరళ విజయం సాధిస్తుంది. ఇక్కడ రంజీ ట్రోఫీలో మ్యాచ్ డ్రా అయితే, మొదటి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం సాధించిన జట్టు గెలుస్తుంది. గుజరాత్ కేరళపై కనీసం ఒక పరుగు ఆధిక్యం పొందేలా చూసుకోవాలి. కానీ గుజరాత్ స్కోరు 455/9గా ఉన్నప్పుడు నాగవాస్వాలా క్రీజులో బ్యాటింగ్ చేస్తున్నాడు. అతను షాట్ కొట్టాడు. బంతి 'సిల్లీ మిడ్-ఆన్'లో ఉన్న ఫీల్డర్ హెల్మెట్‌ను తాకి పైకి లేచింది. గాల్లో ఉన్న బంతిని మరోవైపు ఉన్న సచిన్ బేబీ క్యాచ్ పట్టాడు. బంతి గాల్లో ల్యాండ్ కాలేదు కాబట్టి కేరళ ఆటగాళ్లు క్యాచ్ అవుట్ కోసం గట్టిగా అప్పీల్ చేశారు. నాగ్‌వాస్వాలా అవుట్ అయినట్టు అంపైర్ కూడా ప్రకటించేశాడు. దీంతో గుజరాత్ 455 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. దీంతో కేరళకు తొలి ఇన్నింగ్స్‌లో 2 పరుగుల ఆధిక్యం లభించింది. ఈ ఆధిక్యం ఆధారంగా, కేరళ ఫైనల్‌లోకి ప్రవేశించగలిగింది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ 2017 సంవత్సరంలో ఒక కొత్త రూల్ తీసుకొచ్చింది. ఈ రూల్ ప్రకారం బంతి ఫీల్డర్ హెల్మెట్‌ను తాకి క్యాచ్ పట్టినా రన్ అవుట్ చేసినా అది అవుట్‌గాని చూస్తారు. ఈ రూల్ ప్రకారం కేరళ జట్టు 74 ఏళ్ల తర్వాత రంజీ ట్రోఫీ ఫైనల్‌కు చేరుకుంది. కేరళ క్రికెట్ జట్టు 1950 సంవత్సరంలో ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ జట్టు రంజీ ట్రోఫీ ఫైనల్‌కు చేరుకోలేదు. ఇప్పుడు తొలిసారి ఫైనల్‌లో ఆడబోతోంది.



# హార్దిక్‌ను ట్రోల్ చేస్తున్న నెటిజన్లు

ఛాంపియన్స్ ట్రోఫీ తొలి మ్యాచ్‌లో శుభ్‌మాన్ గిల్ 101 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. బంగ్లాదేశ్‌పై గిల్ చేసిన ఈ సెంచరీలో 2 సిక్సర్లు, 9 ఫోర్లు బాదాడు. ఈ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో గిల్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ వరించింది. గిల్ చేసిన ఈ సెంచరీలో కేఎల్ రాహుల్ పాత్ర చాలా ఎక్కువ ఉందని సోషల్ మీడియాలో అభిమానులు కితాబు ఇస్తున్నారు. గిల్ తన సెంచరీ పూర్తి చేయడానికి తన అర్ధ సెంచరీని రాహుల్ త్యాగం చేశాడు. ఒక వేళ రాహుల్ ఔటై ఉంటే హార్దిక్ పాండ్యా వచ్చే వాడని అతను పెద్ద షాట్లు ఆడేవాడని ట్రోల్ చేస్తున్నారు. హార్దిక్ వచ్చి ఉంటే మాత్రం గిల్ సెంచరీ గురించి మర్చిపోవాల్సిందనంటూ సెటైర్లు వేస్తున్నారు. 229 పరుగుల లక్ష్యంతో భరిలోకి దిగిన భారత్‌కు రోహిత్ శర్మ, గిల్ అద్భుతమైన ఆరంభాన్ని అందించారు. వీరిద్దరూ కలిసి తొలి వికెట్‌కు 69 పరుగులు జోడించారు. ఈ జోడీ జోరు మీద ఉన్న టైంలో రోహిత్ వికెట్ పడింది. ఆ తర్వాత మ్యాచ్ కాస్త నెమ్మదించింది. ఇలా 144 పరుగుల వద్ద నాల్గు వికెట్లను కోల్పోయింది టీమిండియా. ఒకవైపు వికెట్లు పడుతుంటే గిల్ మాత్రం ఏకాగ్రతతో ఆడుతూ వచ్చాడు. తర్వాత అతనికి కెఎల్ రాహుల్ మంచి మద్దతు ఇచ్చాడు. దీంతో ఇద్దరూ కలిసి జట్టును విజయపథంలోకి తీసుకెళ్లారు. రాహుల్ 47 బంతుల్లో 41 పరుగులు చేశాడు. కెఎల్ రాహుల్ తన అర్ధ సెంచరీ గురించి ఏ మాత్రం పట్టించుకోలేదు. శుభ్‌మాన్ గిల్ సెంచరీ పూర్తి చేసేలా సహకారం అందించాడు ఇదే విషయాన్ని సోషల్ మీడియా వేదికగా అభిమానులు రాసుకొస్తున్నారు. రాహుల్ ఔట్ అయ్యి, హార్దిక్ పాండ్యా మైదానంలోకి వచ్చి ఉంటే దూకుడుగా ఆడేవాడని గుర్తు చేస్తున్నారు. ఈ దూకుడుతో గిల్ సెంచరీ కోల్పోవాల్సి వచ్చేదని అంటున్నారు. "2023 ప్రపంచ కప్‌లో కూడా విరాట్ కోహ్లీ సెంచరీకి రాహుల్ సహకరించిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు అభిమానులు. అప్పుడు కూడా తన అర్ధ సెంచరీ గురించి కెఎల్ రాహుల్ పట్టించుకోలేదు ఇప్పుడు కూడా అదే చేశాడని అంటున్నారు.



# ఐపీఎల్‌లో ఆడాలని ఉంది: ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ ఆశాభావం

గాయం నుంచి త్వరగా కోలుకొని 2025 ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్?) కల్లా అందుబాటులోకి రావాలని ఉందంటూ ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ ఆశాభావం వ్యక్తం చేశాడు. చీలమండ గాయం కారణంగా 2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమైన కమిన్స్ ప్రస్తుతం నెమ్మదిగా కోలుకుంటున్నాడు. దీంతో తన టైమ్?ను ఇప్పుడు ఈ సమయాన్ని రికవరీ కోసం అలాగే ఫ్యామిలీతో గడిపేందుకు ఉపయోగించుకున్నట్లు పేర్కొన్నాడు. ఈ బ్రేక్‌ని రాబోతున్న కీలక టోర్నీలు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్, ఐపీఎల్‌కి ముందు పూర్తిగా కోలుకునేందుకు లభించిన అవకాశంగా భావిస్తున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఆస్ట్రేలియాకు గట్టి ఎదురుదెబ్బలు తగిలాయి. కమిన్స్ సహా ఫాస్ట్ బౌలర్ హేజిల్‌వుడ్, ఆల్-రౌండర్లు మార్కస్ స్టొయినస్, మిచెల్ మార్ష్ వంటి కీలక ఆటగాళ్లను కోల్పోయింది. కమిన్స్ స్థానంలో వైస్ కెప్టెన్ స్టీవెన్ స్మిత్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.ఇటీవల పాట్ కమిన్స్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, 'ఇది నాకు ఓ అద్భుతమైన నెల. ట్రైనింగ్ లేదా రాబోయే పర్యటన గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎలాంటి ఆలోచనలు లేకుండా పూర్తిగా ఫ్యామిలీతో సమయం గడపడం నిజంగా ప్రత్యేకమైంది. వచ్చే వారం నుంచి బౌలింగ్ చేయడం ప్రారంభించాలి. క్రమంగా కోలుకుని ఐపీఎల్‌కి సిద్ధంగా ఉండాలి.' అని చెప్పాడు. మొదట ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపికైన ఆస్ట్రేలియా టీమ్‌లో కమిన్స్ ఉన్నాడు. తర్వాత అతడి ఫిట్‌నెస్‌పై సందేహాలు తీరకపోవడంతో పక్కన పెట్టారు. బోర్డర్-గావస్కర్ ట్రోఫీ తర్వాత అతడు గాయపడ్డాడు. అతడి కెప్టెన్సీలో 2025 జనవరిలో ఆస్ట్రేలియా భారత్‌పై 3-1 తేడాతో టెస్ట్ సిరీస్ గెలిచింది. ఛాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియా తన మొదటి మ్యాచ్ ఫిబ్రవరి 22న లాహెూర్‌లో ఆడుతుంది. గ్రూప్ బీలోని మరో జట్టు ఇంగ్లండ్‌తో తలపడుతుంది. ఈ తరుణంలో కమిన్స్ ఇంకా రికవరీలోనే ఉన్నాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రానుండటంతో కమిన్స్ రికవరీకి క్రికెట్ ఆస్ట్రేలియా తగినంత సమయం ఇవ్వాలని భావించింది.



# గంగూలీకి త్రుటిలో తప్పిన ప్రమాదం

**- దుర్గాపూర్ ఎక్స్‌ప్రెస్ వేపై కారు ప్రమాదం**



టీమ్ఇండియా మాజీ ప్లేయర్, బీసీసీఐ మాజీ చీఫ్ సౌరభ్ గంగూలీకి త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. గురువారం రాత్రి ఆయన బుర్ద్వాన్ వెళ్తుండగా, దుర్గాపూర్ ఎక్స్‌ప్రెస్ వేపై ఆయన కారు ప్రమాదానికి గురైంది. అయితే ఈ ప్రమాదంలో గంగూలీకి ఎలాంటి గాయాలు కాలేదు. ఆయన సురక్షితంగా బయటపడ్డారు. అయితే ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఓ ఈవెంట్?కు హాజరయ్యేందుకు గంగూలీ బుర్ద్వాన్? వెళ్తున్నారు. హైవేపై ఆయన ప్రయాణిస్తున్న ఈ క్రమంలో ఓ ట్రక్కు అడ్డు రావడం వల్ల ఆయన సడెన్ బ్రేకులు వేయాల్సి వచ్చింది. దీంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ క్రమంలోనే వెనుక నుంచి వస్తున్న వాహనాలు ఒకదానికొకటి ఢీ కొడుతూ గంగూలీ కారును బలంగా తాకాయి. అదృష్టవశాత్తూ కారులో ఉన్న వారెవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. కానీ, కారు తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. అయితే ప్రమాదం జరిగిన సమయంలో వర్షం కురిసినట్లు తెలిసింది.

# బ్యాటింగ్ చేస్తున్నప్పుడు డ్రెస్సింగ్ రూమ్ నుంచి మెసేజ్ వచ్చింది

**- శుభ్‌మన్ గిల్ కీలక వ్యాఖ్యలు**

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025ని టీమిండియా ఘనంగా ఆరంభించింది. తాజాగా దుబాయ్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్ లో 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. బౌలింగ్‌లో షమీ 5 వికెట్లతో చెలరేగి ఆడగా.. బ్యాటింగ్‌లో శుభ్‌మన్ గిల్ అదిరే శతకంతో మెరిశాడు. చివరి వరకు క్రీజులో ఉండి జట్టుకు విజయాన్ని అందించాడు. ఈ నేపథ్యంలో తన ప్రదర్శనపై సంతోషం వ్యక్తం చేశాడు శుభ్‌మన్ గిల్. తాను బ్యాటింగ్ చేస్తున్నప్పుడు డ్రెస్సింగ్ రూమ్ నుంచి వచ్చిన మెసేజ్ గురించి తెలిపాడు. "నేను ఆడిన అత్యంత సంతృప్తికరమైన ఇన్నింగ్స్‌లలో ఇదీ ఒకటి. ఐసీసీ ఈవెంట్లలో నా తొలి సెంచరీ. నా ప్రదర్శనతో చాలా చాలా ఆనందంగా ఉన్నాను. నేను, రోహిత్ భాయ్ క్రీజులోకి వెళ్లినప్పుడు.. ఆఫ్ స్టంప్ వెలుపల ఉన్న బంతులు బ్యాట్‌పైకి రాకపోవడంతో బంతిని కట్ చేయడం అంత సులభం కాదని భావించాం. అందుకే నేను ఫాస్ట్ బౌలర్లపై ముందుకు వెళ్లి ఆడటానికి ప్రయత్నించాను. ఆ తర్వాత స్పిన్నర్లు వచ్చినప్పుడు, ఫ్రంట్ ఫూట్ తో సింగిల్స్ తీయడం అంత సులువు కాదని నేను కోహ్లీ మాట్లాడుకున్నాం. అందుకే బ్యాక్ ఫూట్ తో సింగిల్స్ తీసేందుకు ప్రయత్నించాం. ఓ దశలో మాపై కాస్త ఒత్తిడి ఏర్పడింది. అప్పుడు ఓ బ్యాటర్ చివరి వరకు క్రీజులో ఉండి బ్యాటింగ్ చేయాలని డ్రెస్సింగ్ రూమ్ నుంచి సందేశం వచ్చింది. నేను అదే చేశాను. ఇక నేను బాదిన రెండు సిక్స్ లలో మొదటి నాలో చాలా కాన్ఫిడెన్స్ ఇచ్చింది. రెండోది నేను సెంచరీ దగ్గర అవ్వడానికి తోడ్పడింది. ఫైనల్ గా రెండు నాకు ఎంతో సంతృప్తినిచ్చాయి." అని మ్యాచ్ అనంతరం తన ప్రదర్శన గురించి గిల్ హర్షం వ్యక్తం చేశాడు. బంతితో షమి (5/53), బ్యాటుతో శుభ్‌మన్ గిల్ (129 బంతుల్లో 9ఐ4, 2ఐ6 సాయంతో 101 నాటౌట్) అద్భుతంగా రాణించి.. బంగ్లాదేశ్ పై భారత జట్టు గెలవడంలో కీలకంగా వ్యవహరించారు. షమితో పాటు హర్షిత్ రాణా (3/31), అక్షర్ పటేల్ (2/43) కూడా చెలరేగి ఆడారు. దీంతో బంగ్లాదేశ్.. 49.4 ఓవర్లలో 228 పరుగులకు ఆలౌట్ అయింది. బ్యాటర్లలో హృదోయ్ (118 బంతుల్లో 6ఐ4, 2ఐ6 సాయంతో 100), జేకర్ అలీ (114 బంతుల్లో 4ఐ4 సాయంతో 68) సెంచరీలో మెరవడంతో బంగ్లా ఆ స్కోర్ చేసింది. అనంతరం లక్ష్యాన్ని 46.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది టీమిండియా.

# విరాట్ కోహ్లీ అద్భుతమైన బ్యాటర్

- దేశం కోసం ఎన్నో కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు
- ఛేజింగ్‌లో మాత్రం సచిన్ కంటే కోహ్లీనే గొప్ప
- మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. విరాట్ కోహ్లీ అద్భుతమైన బ్యాటర్ అని, దేశం కోసం ఎన్నో కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడని కొనియాడాడు. సచిన్ టెండూల్కర్ తనకు రోల్ మోడల్ అని చెప్పిన సెహ్వాగ్.. ఛేజింగ్‌లో మాత్రం సచిన్ కంటే కోహ్లీనే గొప్ప అని అభిప్రాయపడ్డాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. బంగ్లాదేశ్ విధించిన 229 పరుగుల లక్ష్యాన్ని 46.3 ఓవర్లలోనే పూర్తి చేసింది. అయితే ఈ లక్ష్యాన్ని టీమిండియా 35 ఓవర్లలోనే పూర్తి చేస్తుందని భావించానని సెహ్వాగ్ తెలిపాడు. ఈ టార్గెట్ ఛేజింగ్ విషయంలో ఏ మాత్రం కంగారు పడలేదని తెలిపాడు. తాజాగా ఓ ఛానెల్‌తో మాట్లాడిన సెహ్వాగ్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'ప్రతీ ఆటగాడి ఫేవరేట్, నా రోల్ మోడల్ సచిన్ టెండూల్కర్. అతనితో కలిసి మైదానంలో అడుగుపెడుతుంటే సింహంతో అడవిలోకి వెళ్తున్నట్లు ఉండేది. ప్రతీ ఒక్కరు సచిన్‌ను చూసేవారు. అప్పుడు నేను నిశ్శబ్దంగా పరుగులు చేసేవాడిని. అయితే, లక్ష్య ఛేధనలో మాత్రం సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీలో ఎవరు అంటే మాత్రం నేను కోహ్లీవైపే మొగ్గు చూపిస్తాను. 2011-12 నుంచి ఇప్పటి వరకు కోహ్లీ చాలా మారిపోయాడు. ముఖ్యంగా అతని ఫిట్‌నెస్, ఆటలో నిలకడ అద్భుతం. దేశం కోసం ఎన్నో కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు.భారత్-బంగ్లాదేశ్ మ్యాచ్‌లో నేను ఏ దశలో కంగారు పడలేదు. ఎందుకంటే ప్రత్యర్థి బంగ్లాదేశ్. నేను ఆడే సమయంలోనే బంగ్లాదేశ్‌ను చూసి ఎప్పుడూ భయపడలేదు. అలాంటిది ఇప్పుడు ఎలా టెన్షన్ పడుతాను. అసాధారణ ప్రదర్శన చేయడానికి బంగ్లాదేశ్ ఏమైనా పాకిస్థానా? ఆస్ట్రేలియానా? మ్యాచ్‌లో భారత్ నాలుగు వికెట్లు కోల్పోయినా సరే ఇబ్బందేమి లేదు. అయితే చాలా తేలికగా విజయం సాధించాల్సిన మ్యాచ్. రోహిత్, విరాట్, శ్రేయస్ అయ్యర్‌లో ఒకరు క్రీజులో ఉండుంటే భారత్ 35 ఓవర్లలోనే మ్యాచ్ ముగించేది.'అని సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు.




# హరిహర వీరమల్లు నుంచి కొల్లగొట్టినాదిరో..పాట

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'హరిహర వీరమల్లు' నుండి సెకండ్ సింగిల్ 'కొల్లగొట్టినాదిరో' ఫిబ్రవరి 24న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా శుక్రవారం సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. కథానాయకుడు పవన్ కళ్యాణ్ తో పాటు కథానాయిక నిధి అగర్వాల్ పై ఈ పాటను నైట్ ఎఫెక్ట్స్ లో చిత్రీకరించారు. విశేషం ఏమంటే... ఇందులో అనసూయ భరద్వాజ్‌తో పాటు పూజిత పొన్నాడ కూడా స్పెషల్ అప్పీయరెన్స్ ఇచ్చింది. 'కోర కోర మీసాలతో, కొదమ కొదమ అడుగులతో... కొంటెకొంటె చణుకులతో, కొలిమి లాంటి మగటిమితో... సరసర వచ్చినాడు చిచ్చర పిడుగంటి వాడు' అంటూ సాగే ఈ పాటను చంద్రబోస్ రాశారు. దీనిని ఎం.ఎం. కీరవాణి స్వరపర్చగా, దీనిని మంగ్లీ , రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహరా, యామిని ఘంటసాల గానం చేశారు.ఎ.ఎం. రత్నం సమర్పణలో ఆయన సోదరుడు దయాకరరావు 'హరిహర వీరమల్లు' సినిమాను నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా ఇది విడుదల కాబోతోంది. తొలి భాగాన్ని మార్చి 28న విడుదల చేయబోతున్నారు.క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. అయితే బాలెన్స్ ఉన్న చిత్రీకరణ ను పూర్తి చేసే బాధ్యతను ఎ.ఎం. రత్నం తనయుడు జ్యోతికృష్ణ భుజానికి కెత్తుకున్నాడు. పవన్ కళ్యాణ్ పాల్గొనగా నాలుగు రోజుల ఎలాష్ బ్యాక్ ఎపిసోడ్ ఒక్కటి ఇంకా చిత్రీకరించాల్సి ఉందని, అది మినహా మిగిలిన భాగానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ మొత్తం జరుగుతోందని తెలుస్తోంది. ఈ సినిమాలో ఇతర ప్రధాన పాత్రలను బాబీ డియోల్, నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నోరా ఫతేహి తదితరులు పోషించారు.




# మణిరత్నం సినిమాలో ఛాన్స్ కొట్టేసిన నవీన్ పోలిశెట్టి

టాలీవుడ్ యువ కథానాయకుడు నవీన్ పోలిశెట్టి బంపరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. తాజాగా ఆయన దిగ్గజ దర్శకుడు మణిరత్నంతో సినిమా చేయబోతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, జాతి రత్నలు, మిస్ శెట్టి, మిస్టర్ పోలిశెట్టి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు నవీన్. సినిమా సినిమాకు గ్యాప్ తీసుకునే నవీన్ ఇటీవల యాక్సిడెంట్ కావడంతో చేయికి గాయం అయ్యింది. దీంతో ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. అయితే నవీన్ ప్రస్తుతం చేస్తున్న చిత్రం అనగనగా ఒకరాజు. మీనాక్షి చౌదరీ ఈ సినిమాలో కథనాయికగా నటిస్తుంది. ఈ సినిమా అనంతరం నవీన్ మణిరత్నం సినిమాలో చేయబోతున్నట్లు తెలుస్తుంది. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి త్వరలోనే అన్ని వివరాలు వెల్లడించనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. మణిరత్నం విషయానికి వస్తే.. ప్రస్తుతం థగ్ లైఫ్ అనే సినిమను తెరకెక్కిస్తున్నాడు. కమల్ హాసన్, శింబు ప్రధాన పాత్రల్లో వస్తున్న ఈ చిత్రం ఈ సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# మేనల్లుడు హీరోగా ధనుష్ దర్శకత్వం

జాబిలమ్మ నీకు అంతకోపమా..బాగుందన్న నటి కీర్తి హీరో ధనుష్ నల్లుడు పవిష్ నారాయణ్ నటుడిగా ఎంట్రీ ఇచ్చిన చిత్రం 'నిలవుకు ఎన్‌మేల్ ఎన్నడి కోబమ్' ధనుష్ దర్శకత్వంలో ఇది తెరకెక్కింది. అనిఖ సురేంద్రన్, ప్రియాప్రకాశ్ వారియర్, మాథ్యూ థామస్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. శుక్రవారం ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకువచ్చింది. తాజాగా దీనిని నటి కీర్తిసురేశ్ వీక్షించారు. ఈ సినిమా తనకెంతో నచ్చిందని సోషల్‌మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. ధనుష్ మేకింగ్ స్టైల్‌ను ఆమె మెచ్చుకున్నారు. 'ఇప్పుడే ఈ చిత్రాన్ని వీక్షించాను. సినిమా చాలా కొత్తగా, చూడచక్కగా ఉంది. ధనుష్.. మీ డైరెక్షన్‌లో మరో విభిన్నమైన కథను సృష్టించారు. మీ మేకింగ్ స్టైల్ నాకెంతో నచ్చింది. ఇంతమంది నటీనటులను స్క్రీన్‌పై చూడటం ఎంతో సంతోషంగా ఉంది. పవిష్.. హావభావాలు, వాయిస్, యాక్షన్ ఇలా ప్రతి విషయంలో నువ్వు ధనుష్‌ని గుర్తుచేశావు. అద్భుతమైన చిత్రంతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టావు. మాథ్యూ థామస్.. నీ పాత్ర ప్రేక్షకులకు ఎంతగానో గుర్తుండి పోతుంది. ప్రియాంకా మోహన్.. నీ డ్యాన్స్ అదిరింది. టీమ్ అందరికీ అభినందనలు' అని ఆమె రాసుకొచ్చారు. ఇదే చిత్రం తెలుగులో 'జాబిలమ్మ నీకు అంత కోపమా' అనే పేరుతో విడుదలైంది. రొమాంటిక్ కామెడీ కథతో దీనిని సిద్ధం చేశారు. 'రాయన్' తర్వాత ధనుష్ దర్శకత్వం వహించిన చిత్రమిదే కావడంతో ప్రమోషన్స్ సమయంలోనే ప్రేక్షకాదరణను సొంతం



# చిరంజీవి ప్రోత్సాహం మరువలేనిది: సందీప్ కిషన్



మజాకా'తో ప్రేక్షకులను అలరించేందుకు నటుడు సందీప్ కిషన్ సిద్ధమయ్యారు. ఈ మూవీ మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26న ఇది విడుదల కానుంది. ఈసందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సందీప్‌కిషన్ పలు విశేషాలు పంచుకున్నారు. కెరీర్‌లో తాను ఎన్నో ఎత్తుపల్లాలు చూశానని అన్నారు. ప్రస్తుతం మంచి ప్రాజెక్ట్‌లు చేస్తున్నానని తెలిపారు. ఎవరి సపోర్ట్ లేకుండా నేను పరిశ్రమలోకి వచ్చాను. కెరీర్ పరంగా ఎత్తుపల్లాలు చూశాను. 'ఒక్క అమ్మాయి తప్ప' సినిమా ముందు వరకూ ఎంతోమంది దర్శక, నిర్మాతలు తమ కథలను నాతో పంచుకునేవారు. కథలపై నాకొక మంచి జడ్జిమెంట్ ఉంటుందని వారు నమ్మేవారు. కానీ ఆ తర్వాత పరిస్థితి మారిపోయింది. నా సినిమాలు వరుస పరాజయాలు అందుకోవడంతో నా జడ్జిమెంట్ సరైనది కాదని వారు భావించారు. కెరీర్‌లో వరుస అపజయాలు, రిలేషన్‌షిప్ బ్రేకప్.. జీవితంలో ఏం జరుగుతుందో అర్థంకాక ఎంతో బాధపడ్డా. రోజుకు అరకిలో ఐస్‌క్రీమ్, చాక్లెట్స్ తినేశా. నా బరువు 97 కిలోలకు చేరింది. ఆ సమయంలో నా స్నేహితుడు రూ.కోటి ఇస్తే 'నిను వీడని నీడను నేనే' చేసి రూ.6 కోట్లు రాబట్టా. అక్కడినుంచి జాగ్రత్తగా కథలు ఎంచుకుంటూ కష్టపడుతున్నా' అని సందీప్ కిషన్ అన్నారు. కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ తనయుడు జేసన్ సంజయ్ దర్శకుడిగా తెరకెక్కిస్తోన్న చిత్రంలో యాక్ట్ చేయడంపై మాట్లాడుతూ.. ఆ సినిమా చిత్రీకరణ మొదలుపెట్టామంతే. వరుస ప్రాజెక్ట్‌ల వల్ల నా డేట్స్ సర్దుబాటు చేయడం వీలుపడలేదు. త్వరలోనే ఆ సెట్‌లోకి అడుగుపెడతా. 'మజాకా' షూట్ సమయంలో ఓసారి అనుకోకుండా అగ్ర కథానాయకుడు చిరంజీవిని కలిశాను. మా మధ్య మంచి అనుబంధం ఉంది. 'మజాకా' కథ చేస్తున్నందుకు నన్ను మెచ్చుకున్నారు. ఈ కథ తనకెంతో నచ్చిందని.. తాను చేయలేకపోయినందుకు బాధపడ్డానని తెలిపారు. 'సంజయ్‌తో నువ్వు సినిమా చేస్తున్నావని తెలిసింది. ఒక తెలుగు హీరోతో వాళ్లు సినిమా చేయాలనుకుంటున్నారంటే మనం గర్వపడాల్సిన విషయం' అన్నారు. ఆ మాట నాకెంతో ఆనందాన్ని ఇచ్చింది. నేను ఆ విధమైన ప్రశంసలనే అందరి నుంచి కోరుకుంటున్నా అని చెప్పారు.





# ఓటిటిలోకి వస్తోన్న ఎమర్జెన్సీ

కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఎమ్జ్జంగ÷న్సీ'. పలుమార్లు వాయిదా పడుతూ వచ్చి చివరకు జనవరి 17న థియేటర్లలో విడుదలై బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలకే పరిమితమైంది. త్వరలో ఇది ఓటీటీ వేదికగా ప్రేక్షకులకు అందుబాటులో ఉండనుందని కంగన తాజాగా ప్రకటించారు. నెట్‌ఫ్లిక్స్ వేదికగా మార్చి 17 నుంచి ఇది స్ట్రీమింగ్ కానుందని తెలిపారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రాజకీయ జీవితాన్ని ఆధారంగా చేసుకొని 'ఎమర్జెన్సీ' చిత్రాన్ని రూపొందించారు. అత్యవసర పరిస్థితి ప్రకటించిన సందర్భాన్ని ఆధారంగా చేసుకొని దీనిని సిద్ధం చేశారు. ఇందిరాగాంధీగా కంగనా నటించగా.. జయప్రకాశ్ నారాయణ్ పాత్రలో అనుపమ్ ఖేర్, అటల్ బిహారీ వాజ్‌పేయిగా శ్రేయాస్ తల్పడే నటించారు. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. రూ.60 కోట్లతో దీనిని రూపొందించగా.. రూ.21 కోట్లు మాత్రమే ఈ సినిమా రాబట్టినట్లు అంచనా.

# అంజనాదేవికి ఏమీ కాలేదు

**- సోషల్ మీడియా వార్తలపై చిరుటీమ్ స్పందన**

మెగాస్టార్ చిరంజీవి తల్లి అంజనాదేవి అస్వస్థతకు గురైయినట్లు ఉదయం నుంచి సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అయ్యాయి. శుక్రవారం తెల్లవారుజామున అంజనాదేవి అస్వస్థతకు గురవడంతో కుటుంబసభ్యులు నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించినట్లు.. వైద్యులు ప్రస్తుతం అంజనమ్మకి చికిత్స అందిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలపై చిరంజీవి టీమ్ తాజాగా స్పందించి స్పష్టత ఇచ్చింది. అంజనాదేవి అస్వస్థతకు గురైయినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని తెలిపింది. రెగ్యులర్ చెకప్‌లో భాగంగానే గత వారం అంజనమ్మను ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు తెలిపింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం బాగానే ఉందని చిరంజీవి టీమ్ వెల్లడించింది.




Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656